Vol. III
No. 5

22nd June 1962
(Friday)
1st Asadha 1884 S.E.

ANDHRA PRADESH

LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

CONTENTS

Page

Member Sworn
Oral Answers to Questions
[illegible]

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES.

OFFICIAL REPORT.

Seventeenth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 22nd June 1962

The House met at Forty-five Minutes Past Nine of the Clock.

(Mr. Speaker in the Chair)

MEMBER SWORN

Dr. Chalapathi Rao. T. V. S. (Vijayawada-South)

ORAL ANSWERS TO QUESTIONS

POLICE JEEP ACCIDENT IN ADILABAD DISTRICT.

81—

*573 Q.–*Sri P. Rajagopal Naidu (Put by Sri C. D. Naidu) Chittoor*: Will hon. the Chief Minister be pleased to state :

(*a*) whether it is a fact that a police jeep proceeding from Mancherial to Nirmal in Adilabad district on 29th March capsized down.

(*b*) if so, whether there was any loss of life and damage to the jeep ; and

(*c*) the reasons for the accident ?

The Chief Minister (Sri N. Sanjiva Reddy) :—

(*a*) Yes, Sir.

(*b*) The Driver of the Jeep succumed to injuries. The jeep sustained minor damage.

(*c*) The jeep got out of control due to puncture of one of the rear tyres.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— చనిపోయిన డ్రైవరుకు ప్రభుత్వం కాంపెన్‌సేషన్ ఇచ్చే ఏర్పాటు చేసిందా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— మామూలుగా ఇచ్చే కాంపెన్‌సేషన్ ఇస్తారు.

శ్రీ జి. లచ్చన్న:—ఇన్స్యూరెన్స్ కంపెనీవారు ఇచ్చేది కాకుండా గవర్నమెంటు డ్యూటీమీద వెడుతున్నప్పుడు ప్రమాదం జరిగింది కాబట్టి ఆ ఫామిలీకి గవర్నమెంటు కాంపెన్‌సేషన్ ఇచ్చే ఏర్పాటు చేసిందా?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— అలాంటి పరిస్థితులలో తప్పకుండా కాంపెన్‌సేషన్ ఇస్తారు. ఎంత ఇచ్చారో ఆ వివరాలు నావద్ద లేవుగాని న్యాయంగా ఇవ్వవలసింది తప్పకుండా ఇస్తారు.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):—ఇంతవరకు ఇవ్వకపోతే ఇప్పుడైనా ఇవ్వడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— మామూలుగా ఇవ్వవలసింది ఇస్తారు. సర్వసాధారణంగా ఇలాంటి ప్రమాదాలకు గురియై చనిపోయినవారికి మామూలుగా ఇచ్చే కాంపెన్‌సేషన్ ఇస్తారు. అయినా నేను అది విచారిస్తాను.

శ్రీ జి. లచ్చన్న :— ఈ యాక్సిడెంటు జరిగినప్పుడు ఏ ఆఫీసరు ఏ పనిమీద వెడుతున్నారు ?

శ్రీ యన్. సంజీవరెడ్డి:—అది పోలీసు డిపార్టుమెంటు జీపు. మంచిరియాల వద్ద లేబర్ గొడవలు యేవో వుంటే వెడుతున్నారు. వెళ్ళిన వారెవరో కూడా చెబుతాను.

ఆరమ్డ్ ఎస్. ఐ.	ఎస్. వి. నాయుడు. రహిముద్దీన్.
క్యాంప్ క్లర్క్ టు ఎస్.పి.	ఎస్. ఎస్. జనార్దన్.
యు. డి. సి.	జయసేనరావు.
పి. సి.	హిమాముద్దీన్.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :— యాక్సిడెంటు జరిగింది పగలు సమయమా, రాత్రి సమయమా, నడిరాత్రి సమయమా?

Sri N. Sanjiva Reddy :— 6 A. M.

శ్రీ జి. సి. వెంకన్న :— జీప్‌ను డ్రైవ్ చేస్తున్నది డ్రైవరేనా లేక ఇంకెవరైనా డ్రైవ్ చేస్తున్నారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— డ్రైవరేనండి. చనిపోయిందికూడా డ్రైవరే. చిన్న వివరణ, మంచిరియాలలో ఉదయం గం. 6-30 ని.లకు బయలుదేరారు. పది గంటలకు ప్రమాదం జరిగింది. పంచర్ పడింది. On the spot డ్రైవరు చనిపోయాడు.

SALARIES TO CENTRAL POLICE

82—

*581 Q.—*Sri P. Rajagopal Naidu* (*put by Sri C. D. Naidu*):—Will hon. the Chief Minister be pleased to state :

(*a*) whether the State Government are paying salaries to Central Police ;

(*b*) if so, the number of them receiving the salaries; and

(*c*) the expenditure incurred on them during 1961-62 ?

Sri N. Sanjiva Reddy : (*a*) As no Central Police have been employed in this State, the question of paying salaries by the State Government does not arise;

(*b*) Does not arise ;

(*c*) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :— సెంట్రల్ గవర్నమెంటు పనులు మన స్టేటు గవర్నమెంటు పోలీసులు చేస్తున్నారా? ఉదాహరణకు రైల్వే సెంట్రల్ గవర్నమెంటుదికదా. కాని రైల్వేలో పనిచేసేది మన స్టేటు గవర్నమెంటు పోలీసులు కదా. వారి జీతములు మన ప్రభుత్వం భరిస్తున్నదా లేక కేంద్ర ప్రభుత్వము భరిస్తున్నదా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— అదంతా రైల్వేవారే భరిస్తారు. కాని వారిని పంపేది మనమే, ట్రాన్స్‌ఫర్ చేసేది మనమే. రైల్వే పోలీసులోని అందరూ మన కస్టడీలో వుంటారు. లా అండ్ ఆర్డర్ మన అధీనంలో వుంటుంది. ఉద్యోగస్థులు మనవారే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— సెంట్రల్ పోలీసు ఇక్కడ లేదంటున్నారు. మన గవర్నమెంటు యొక్క అజ్మాయిషీలో లేదనా లేక అసలు సెంట్రల్ పోలీసే లేదనా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— సెంట్రల్ పోలీసులు లేరు. ఎక్స్ బ్రాంచివారు రహస్యంగా వున్నారేమో. లా అండ్ ఆర్డర్ maintain చేయటానికి సెంట్రల్ పోలీసు ఇక్కడ లేదు.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) :— సెంట్రల్ స్పెషల్ బ్రాంచి పోలీసులకుకూడా మనం జీతాలు ఇవ్వటంలేదా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— వారెవరో మీకూ, నాకూ తెలియకుండా వుంటారు. మీ (గౌరవ సభ్యుల) పై నాపైకూడా ఏవో వ్రాస్తూ వుంటారను కొంటాను.

FIRING IN ENUTHULA VILLAGE ON POLLING DAY.

83—

*720 Q.—*Sri K. Ramachandra Reddy* (*Ramannapet*) :— Will hon. the Chief Minister be pleased to state ;

(*a*) whether it is a fact that two persons died on account of the firing opened by the Sub-Inspector of Police on 25th February 1962 when the polling was going on in Enuthula village ,Janagam taluk, Warangal district ;

(*b*) if so, the reasons for the firing ; and

(*c*) the action taken against the said Sub-Inspector ?

Sri N. Sanjiva Reddy :—(*a*) Yes ; fire was, however, opened by a Police Constable and not a Sub-Inspector of Police.

(*b*) There was a clash between the police mobile party and a group of villagers, armed with sticks when the villagers wanted to question the Sub-Inspector incharge of the party about an alleged assult on a villager. As the crowd was violent and unruly and the situation was going out of control and as the lives of the police were in danger, a police constable opened fire in order to disperse the unruly and violent crowd.

(*c*) Disciplinary action is being taken against the Sub-Inspector సంతృప్తికరంగా లేదు కాబట్టి రిపోర్టు తెప్పిస్తున్నాము.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా ! అసలచ్చట కాల్పులు సాగించవలసిన అవసరం ఏమి వచ్చింది? అదివరకు పోలీసులమధ్య, ప్రజలమధ్య సంఘర్షణలేమైనా జరిగినవా? అలా జరిగినట్లు వారేమీ చెప్పడంలేదు. మాకు తెలిసినంతవరకు పోలింగు జరుగుతున్నప్పుడే దాదాపు 4-5 గంటల మధ్య పై సంఘటన జరిగింది. అప్పుడు పోలీసు కానిస్టేబుల్ దగ్గర ఎలాంటి ఆయుధమూ లేదు. Mobile Party వారిదగ్గర తుపాకి తీసుకొని కాల్చాడు. ఆ కాల్పులకు కారణాలేమో సెలవిస్తారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— కాల్పులను గురించి మాజిస్ట్రేటు ద్వారా విచారణ చేయించాము. ఆ పరిస్థితులలో పోలీసులు కాల్పులు తప్పనిసరిగా సాగించవలసిందేనని వారు తమ రిపోర్టులో పేర్కొన్నారు. కాని సబ్ ఇన్ స్పెక్టరు అక్కడ అల్లరి చేస్తున్న ఒక వ్యక్తిని తన లారీలో ఎక్కించుకొని పోయి రెండు లెంపకాయలు వేసి వదలివేశాడని ఉంది. అసలు అలాంటి పరిస్థితులే రాకుండా manage చేసి ఉండవలసింది. కాబట్టి mis-manage చేశాడనే కారణంపై Sub-Inspector పైన departmental action తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ జి. లచ్చన్న :— Sub-Inspector ఏదో mis-manage చేశారనీ అందువల్ల వారిమీద చర్య తీసుకొనడం జరుగుతున్నదని ముఖ్యమంత్రిగారన్నారు. అసలు పోలీసు కాల్పులు జరగడం సక్రమమని ప్రభుత్వం భావించిందా? మాజిస్ట్రేటు అనుమతిపై కాల్పులు జరిగినవా ? అక్కడ ఉన్న పరిస్థితులలో కాల్పులు సాగించడం తప్పని సరియైనదని ముఖ్యమంత్రిగారివల్ల తెలుస్తున్నది. కాని అలాంటి పరిస్థితులున్నా కాల్పులు సాగించవలసిన విధానం సక్రమంగా నడిచిందని ప్రభుత్వం భావిస్తున్నదా? అలా. జరగనిచో దానికి సంబంధించిన వారిపై ఏమిచర్య తీసుకుంటున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—కొన్ని వందలమంది ప్రజలు వచ్చి కొద్దిమంది పోలీసులను చుట్టుముట్టితే వారు కాల్పులు జరపడం తప్పనిసరి ఔతుందనీ, అలాంటి పరిస్థితులు అక్కడ తటస్థించినవనీ మాజిస్ట్రేటు రిపోర్టు యిచ్చారు. దానిని ప్రభుత్వం అంగీకరించింది. కాని ఒక అల్లరి చేసే వ్యక్తిని lockup లో పెట్టకుండా సబ్-ఇన్‌స్పెక్టరు అతనిని కొట్టడం, అతడు వచ్చి గ్రామంలో చెప్పడం, అందువల్ల ఉద్రేక పరిస్థితులు ఏర్పడడం జరిగింది. అలా సబ్-ఇన్‌స్పెక్టరు mis-manage చేసినందున అతనిమీద డిపార్టుమెంటల్ చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):—ఆ పోలింగు స్టేషను దగ్గర ఉన్న పోలీసు కానిస్టేబుల్ త్రాగి, తనస్థితిలో లేనప్పుడు అక్కడకు వచ్చిన ఇతర పోలీసుల దగ్గరనుండి తుపాకి తీసుకొని కాల్చిన విషయం విచారణలో రుజువు కాలేదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ఆవిషయం తెలియదండి. అతడు త్రాగిన విషయం గురించి మాజిస్ట్రేటు తన రిపోర్టులో ఏమీ తెలియజేయలేదు.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, ప్రజలు ఉద్రేకంగా ఉన్నప్పటికి అక్కడ సబ్-ఇన్‌స్పెక్టరు, పోలీసు రిజర్వుఉండి వారు కాల్చనప్పుడు ఆ ఒక్క కానిస్టేబుల్ కే ప్రాణాపాయం కలిగి కాల్చాడా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ప్రజలు ఉద్రేకులై ఒక కానిస్టేబుల్ దగ్గరున్న తుపాకిని లాగుకొన్నారు. మరొకరిని చుట్టుముట్టారు. వారి ప్రాణాలకు రక్షణ చేకూర్చడానికి, పరిస్థితులను అదుపులోకి తీసుకు రావడానికి కాల్పులు చేయడం తప్పనిసరియైనది.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) :—అధ్యక్షా, పోలీసుల కెవరికైనా దెబ్బలు తగిలినవా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—కర్ర దెబ్బలు తగిలినవండి.

శ్రీ పి. సుందరయ్య :—ఒకవేళ పోలీసులు కాల్పులు కాల్చినా ప్రజలను భయపెట్టడానికి పైకి గాలిలో కాల్చకుండా సరాసరి వారిపై కాల్చి ఇద్దరిని చంపడం, ఒకరికి బలమైన గాయాలు తగులునట్లు చేయడం సవ్యమైనదా? రెండవది- ఆ కాల్పులలో చనిపోయినవారికి, దెబ్బలు తిన్నవారికి సంబంధించిన వారిపై కేసులు పెట్టి నడుపుతున్నారు. కనీసం ఆ కేసులనైనా ఇప్పుడు ఉపసంహరిస్తారా?

Sri N. Sanjiva Reddy:—On the floor of the House, it is ver y difficult for me to give any specific answer for this. ఎలెక్షన్సుకు సంబంధించినవైతే వాటిని ఉపసంహరించు కుంటామని చెప్పాము. ఆవిధంగానే తెలంగాణాలో కేసుల స్వభావాన్ని, అవి జరిగిన పరిస్థితులనుబట్టి చాలా కేసులను ఉపసంహరించుకున్నాము. కాని ఈ సంఘటన ఎన్నికలు ముగిసిన తరువాత ఎక్కడో జరిగింది. We will have to go into it n greater detail.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా! కాల్పులు గాలిలో కాల్చకుండా సరాసరి ప్రజలపైన ఎందుకు కాల్చారు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—అలాచేస్తే ప్రజలు ఇంకా ముందుకు వెళ్ళడం, ఉద్రిక్తులవడం జరిగి చాలా ప్రమాదం జరుగుతుంది. కాల్పుల విధానం గురించి specific గా రూల్సు లేవండి.

శ్రీ పి. సుందరయ్య :— ప్రాణాపాయం లేకపోతే కాళ్ళకు గురిపెట్టి కాల్చాలని Police Code లో specific గా ఉంది. ఆవిధంగా ఇది వరకు అసెంబ్లీలోను, పార్లమెంటు లోను కూడ చెప్పారు. అలా కాల్చ కుండా సరాసరిగా ప్రజలకు గురిపెట్టి కాల్చి చంపారు. దానికైనా పోలీసు కానిస్టేబుల్ ను శిక్షిస్తారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— దానిని గురించి ఇప్పుడు చెప్పడం కష్టమండి. విచారణ చేసిన మేజిస్ట్రేటు దానిని గురించి ఏమీ తెలుపలేదు. ఆ రిపోర్టులో కంటే ఇప్పుడు నాదగ్గర additional గా ఏమీ Information లేదు. మేజిస్ట్రేటు రిపోర్టును ఆధారం చేసుకొనే ఆ సమాచారం ఇవ్వగలిగాను. ఇంతకంటే నేనేమీ చెప్పలేను. Hence there is nothing to be enquired into there.

శ్రీ టి. పోతరాజు (విజయవాడ నార్త్):— అధ్యక్షా, చనిపోయిన వారి పేర్లు ఏమిటి? వారు ప్రతి పక్షానికి సంబంధించిన వారా? లేక ప్రభుత్వ పక్షానికి సంబంధించిన వారా? సబ్ ఇన్స్పెక్టరు mis-manage చేసినట్లుగా ముఖ్య మంత్రి చెప్పారు. కాబట్టి చనిపోయిన వారికి నష్ట పరిహారం ఇచ్చుటకు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— చనిపోయిన వారిపేర్లు ఇక్కడ లేవు. ఇద్దరు చనిపోయారని మాత్రమే ఉన్నది. About Compensation I Cannot answer now. ఇక చనిపోయిన వారు ఏ పక్షానికి చెందిన వారనే విషయంలో వారు దేవుని పక్షానికి చెందిన వారు.

CO-OPERATIVE CREDIT SOCIETY IN MANGALAVARAPUPETA VILLAGE.

84—

*338 Q.—*Sri P. V. Ramana* (*Kondakarla*) :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(*a*) whether there is a Co-operative credit Society for the village Mangalavarapupeta, hamlet of Mangapaka, Anakapalli taluk- Visakhapatnam district;

(*b*) whether the model bye-laws of service Co-operative Societies were adopted by the society; and

(*c*) if so, why credit was not sanctioned by the Co-operative Central Bank, Vizianagaram ?

The Minister for Finance and Co-operation (*Sri K. Brahmananda Reddy*) :—(*a*) and (*b*) The answer is in the affirmative.

(c) At the time of formation of a Large Sized Co-operative Society at Nagulapalle, it was proposed to merge the Mangalavarapupeta Co-operative Society with the Nagulapalle Large Sized Co-operative Society and so the village Mangalavarapupeta was included in the area of operations of the Nagulapalle Large Sized Co-operative Society. Later on, Mangalavarapupeta Co-operative Society refused to merge with the Large Sized Co-operative Society. The Co-operative Central Bank was not in favour of the Mangalavarapupeta Society functioning as an independent unit as the village was included in the area of Nagulapalle Large Sized Co-operative Society and the old society was to be merged with the large sized co-operative society and refused to finance the society.

శ్రీ పి. వి. రమణ :— సొసైటీ ఉన్న area of operation లో, ఒక సొసైటీకి అప్పు యిచ్చి, యింకొక సొసైటీకి అప్పు యివ్వక పోవడం భావ్యమా ? ఒకే area of operatian లో రెండు సొసైటీలు ఉండడం చట్ట విరుద్ధం కాదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మొదట మంగళవారపు పేట గ్రామంలో ఒక సొసైటీ ఉన్నది. తరువాత నాగులపల్లి ప్రాంతాన్ని మంగళవారపు పేటతో కలిపి పెద్ద కోపరేటివ్ సొసైటీగా చేయుటకు మొదట ఒప్పుకొని అలా చేశారు. ఆవిధముగా రెండు కలిపి పెద్ద సంఘముగా చేసిన తరువాత విడిపోతాము అన్నారు. అలా విడిపోవుటకు వీలులేదని సెంట్రల్ బ్యాంకు వాళ్ళు చెప్పారు.

శ్రీ పి. వి. రమణ:—అధ్యక్షా, "మంగళవారపు పేట సొసైటీ వాళ్ళు, వాళ్లంతట వాళ్ళు ఒప్పుకొన్నట్లుగా" మంత్రిగారు అంటున్నారు. కాని వాళ్ళు ఒప్పుకొనలేదు. వాళ్లసొసైటీ exsistance లో ఉన్నది. ఆసొసైటీ క్రొత్తగావచ్చి నటువంటి Service co-operative by-laws కూడా adopt చేసుకొన్నది. అటువంటి సందర్భంలో వాళ్లకు ఎందుకు ఆర్థిక సహాయం చేయలేదో మనవి చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మంగళవారపు పేట సొసైటీ నాగులపల్లితో కలిపి Large sized co-oprative society ఏర్పాటు చేశారు. అలా చేసిన తరువాత విడిపోతామని అన్నారు. అలా విడిపోవడానికి వీలు లేదని instructions యిచ్చి ఉన్నారు.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు):—Large Scale Society ఏర్పాటుచేయుటకు, మంగళవారపు సొసైటీవారు ఒప్పుకోలేదని గౌరవసభ్యులు చెపుతున్నారు. ఆ తరువాత క్రొన్ని Bye-laws ఆ సొసైటీ చేత ఆమోదింప చేయడం జరిగింది. అటువంటి సందర్భంలో ఆ సొసైటీ existence లో ఉన్నట్లు కాదా ? డిపార్టుమెంటువారు గుర్తించారని అర్థం కాదా ? అటువంటి సందర్భంలో Large Scale Society నే గుర్తిస్తాము. దీనిని గుర్తించమని డిపార్టుమెంటువారు అనడం భావ్యమా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—వద్దు అనడం ఏమీలేదు, ఆ ప్రశ్న చదువు తున్నాను.

Sri K. Brahmananda Reddy :—There is a co-operative credit society for the village, Mangalavarapupeta, hamlet of Mangapaka. The society adopted the model bye-laws of multipurpose co-operative Society on 23th March 1962. It was proposed to merge the Mangala varapupeta Multipurpose Society with the large sized co-operative Society, Nagulapalli at the time of its formation. The village Mangala varapupeta was included in the area of operations of the Nagulapalli large Sized Co-operative Society. This Mangalavarapupeta Multipurpose Co-operative Society later on refused to merge itself with the large sized society. In view of this, the Central Bank refused to finance the Mangalavarapupeta Multipurpose Co-operative Society.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం):—మంత్రిగారు చదివిన తరువాత కూడ యింకా clarify కాలేదు. మంగళవారపుపేట సొసైటీ, Multi purpose Society గా ఏర్పడుటకు తీర్మానం చేసినదా ? Service Bye-laws తిరిగి ఎప్పుడు ప్యాసు చేసినది ? Multi purpose Society ఏర్పడితే, Service Bye-laws ఆమోదించుటకు, amend చేయుటకు డిప్యూటీ రిజిస్ట్రారు ఎందుకు అంగీకరించారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—దానికి సంబంధించిన సమాచారము నాదగ్గర లేదు. వేరే ప్రశ్న అడిగినట్లయితే బాగుంటుంది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—మంగళవారపుపేట అన్న గ్రామం, మునగపాటికి శివారున ఉన్నది. మునగపాడులో ఒక Credit Society ఉన్నది. అక్కడనుంచి నాగుపల్లి వెళ్లాలంటే 5, 6 మైళ్ల దూరం ఉంటుంది. అందుచేత మంగళవారపుపేట సొసైటీవారి అభ్యర్థన ప్రకారం, మునగపేట గ్రామం సొసైటీలో కలిపే ఆలోచన చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—దీనికి సంబంధంలేని ప్రశ్న. అయినా ఆలోచించవచ్చును.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):—మొదట ఆ సొసైటీని Merge చేయుటకు, ఆ సొసైటీ యొక్క అనుమతిగల తీర్మానం ఉన్నదా ? అటువంటి తీర్మానం లేకుండానే, Large Scale Society ఏర్పాటుచేసి, రిజిస్ట్రారు గారు మంగళవారపుపేట Society కి అప్పు మంజూరు చేయననడానికి కారణం ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Registrar refuse చేయలేదు. విజయనగరం సెంట్రల్ బ్యాంక్ వారు refuse చేశారు.

HIGH SCHOOL AT SANGAM VILLAGE.

85—

*29 Q.—*Sri S. Vemayya* :—Will the hon. Minister for Education be pleased to state :

(*a*) whether the Government are in receipt of the representation dated 3rd December 1961 from Sri S. Vemayya M.L.A. regarding the opening of a High School at Sangam village, Nellore district ; and

(*b*) if so, the action taken thereon ?

The Minister for Education (Sri P. V. G. Raju:—(*a*) Yes, Sir.

(*b*) It was referred to the Director of Public Instruction for report. On receipt of proposals from the Director of Public Instruction, the cnonversion of the Middle School at Sangam into a High School has been sanctioned.

శ్రీ యస్. వేమయ్య:—పాఠశాలలను తెరచే సమయం దగ్గరకు వచ్చింది. ఆ ప్రపోజల్సును మంజూరుచేసేటట్లు ఆలోచిస్తారా ?

మిస్టర్ స్పీకర్:—మంజూరు అయిందని మంత్రిగారు చెప్పినారు.

BUILDING GRANT TO GOVERNMENT ARTS AND SCIENCE COLLEGE, CHITTOOR.

86—

*56 Q.—*Sri C. D. Naidu* :—Will the hon. Minister for Education be pleased to state :

(*a*) the amount allotted during 1961—62 towards building grant for the Government Arts and Science College, Chittoor. ;

(*b*) the amount allotted for the laboratory equipment to the above College during the year 1961—62 ; and

(*c*) whether the allotments in (*a*) and (*b*) were spent during the said years ?

Sri P. V. G. Raju :—(*a*) The following are the amounts allotted :

	Rs.
Temporary Sheds	10,000
Semi-Permanent Structures	50,000
Total..	60,000

(*b*) Laboratory Equipment : Rs. 1,20,000.

(*c*) Almost all the amount allotted for Laboratory Equipment, has been spent during 1961-62. The amount provided for semi-permanent structures was not utilised. As regards other provision of Rs. 10,000 for the construction of temporary sheds, the Principal is reported to have placed orders with the contractors in March 1962.

Sri C. D. Naidu:—Will the hon. Minister be pleased to state whether the strength of P.U.C. Class in this College is being increased this year?

Sri P. V. G. Raju :—I want special notice for that question, Sir. I have no information now.

శ్రీ జి. లచ్చన్న:—దానిని గురించి కేటాయించిన డబ్బు ఎందుకు ఖర్చు కాలేదు? అసలు ప్రయత్నమే జరుగలేదా ఖర్చు పెట్టుటకు?

Sri P.V.G. Raju :—That is because we are acquiring new land. The College was opened in District Judge's Bungalow. That is a rented building. On review they felt that there is no point in spending this money there. As we are acquiring 90 acres of land on

the Katpadi road, we thought we would spend the money more usefully on the new land where the College will be shifted.

Sri C.D. Naidu :—Is the hon. Minister contemplating any hostel facilities for this College ?

Sri P. V. G. Raju :—I want a separate question to be put, Sir.

ELEMENTARY SCHOOLS IN CHITVEL AND KODUR PANCHAYAT SAMITHIS.

87—

*70 Q.—*Sri N. Penchalaiah* (*Kodur*) :- Will the hon. Minister for Education be pleased to state :

(*a*) the number of Elementary Schools opened in Chitvel and Kodur Panchayat Samithis in Cuddapah district during 1961-62 ; and

(*b*) the number of schools proposed to be opened in the above Samithis during 1962-63 ?

Sri P. V. G. Raju :—(*a*) Chitvel Nil.

Kodur (3) schools.

(1) Harijanawada of Ayyavaripalem.

(2) Yanadipalli.

(3) Thadikalabayali.

(*b*) Chitvel 5 Single Teacher Schools at the following places.

1. Kadiyanavaripalli.
2. Nagiripad (Jettivaripalli).
3. Chitvel (Harijanawada).
4. Thurupupalli.
5. Alivelimangapuram (Nagavaram).
6. Kummarapalli.
7. Narayana Nellore.

Kodur : 10 Single Teacher Schools at the following places.

1. Balijapalli of Reddipalli.
2. Gobburivaripalli.
3. Sadhuvaripalli.
4. Dasaripalli.
5. Purnativaripalli.
6. Kothapalli of Gadele.
7. Harijanawada of S. R. Kandrika.
8. Mangampet Harijanawada.
9. Kondareddipadu.
10. Turakapalli of Settigunta.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) :—ఆ పేర్లు తెలుగులో వున్నాయి అనుకొంటాను. అందుచేత వారికి చదువుటకు కష్టంగా ఉంది. ఇంగ్లీషులో వ్రాసుకొని చదువుతే బాగుంటుందని అనుకుంటున్నాను.

Sri P. V. G. Raju :—Koduru :—10 single teacher schools at the following places.

1. Balijapalli of Reddipalli
2. Gobburivaripalli
3. Sadhuvaripalli
4. Dasaripalli
5. Purnativaripalli
6. Kothapalli of Gadele
7. Harijanawada of S. R. Kandrika
8. Mangampet Harijanawada
9. Kondariddepadu
10. Turakapalli of Settigunta.

Sri T. Nagi Reddy:—On a point of order, Sir. If there is any long statement to be made on a particular question, I think it is the tradition to keep a copy of that answer on the Table of the House for the hon. Members to go through, so that they might be able to ask supplementaries. If the hon. Minister goes on reading long lists of names for five minutes, we will not be abla either to remember them or understand them.

Sri. P. V. G. Raju:—May I say, Sir, that it is only a question on factual information? It is not a matter for supplementaries at all I read out the number of schools proposed to be opened. If detailed information is asked as district-war information, I can place a statement on the Table of the House. But these are only factual questions. They are not policy questions.

I am sorry I am not familiar with the names of these villages in which primary schools will be opened.

Sri T. Nagi Reddy:—If such questions are asked and if they are not unstarred questions and if they involve lengthy answers, they need not be read here, If each hon. member is supplied with a copy of the answer or if the answer is placed on the Table of the House, then the hon. Minister can as well say that a copy of the answer has been placed on the Table of the House; and any hon, member can ask any supplementary he likes after going through the statement or the answer placed on the Table.

Sri P. V. G. Raju:—The hon. Speaker may decide the issue, Sir.

Sri Tenneti Viswanatham:—May I say this, Sir : The list read by the hon. Minister was not long, only the reading was long.

(Loud laughter)

Mr. Speaker:—It is true, but anyhow the hon. Member who puts the question only wants the number of schools..........

Sri N. Sanjiva Reddy:—Apart from that, Sir, when the answer is very long we do place it on the Table of the House The list just now read by the hon. Minister for Education was not a long one. It only contained a few names. They were proper nouns. Naturally, whether they are pronounced in English or Telugu it is the same. I do not think the hon. Minister is making a mistake of reading English names in Telugu. That is what the hon. Deputy Leader of the Opposition, Sri Nagi Reddy has suggested. Whether we read in English or Telugu, it is the same because they are proper nouns. when the hon. Minister was trying to read them, if he were only allowed to continue, the question would have been over and the supplementaries also would have been over. but for the supposed point of order raised by the hon. Deputy Leader of the Opposition. It is not a point of order at all, Sir,

Sri T. Nagi Reddy:— I have no objection, Sir. If the Minister goes on reading the list it depends on the time he takes for it.

Mr. Speaker :—Is hon. Sri Penchaliah putting any supplementaries ?

శ్రీ ఎన్. పెంచలయ్య:—అవును అధ్యక్షా ! స్కూల్సు తెరువబడినట్లుగా మంత్రిగారు చెప్పారు. అవి ఏ స్థితిలో ఉన్నాయో మంత్రిగారు చెప్పగలరా ?

Sri P. V. G. Raju:—Sorry, Sir I have no information.

Medical College for Post-Graduate Research.

88—

*112 *Q.—Sri P. Rajagopal Naidu* (Tavanam palli):—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(*a*) whether the Government propose to start Medical College for post-graduate research during 62-63 ; and

(*b*) if so, the place selected for the same ?

The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad):—

(*a*) The answer is in the negative.

(*b*) Does not arise.

Admission to Medical Course

89—

*122 (D) *Q. Sri V. Srikrishna* (*Maagalagiri*):— Will the hon Minister for Health and Medical be pleased to state :

whether the Government decided to make selection of candidates for admission to professional medical course, *i.e.*, pre-M.B.B.S. course on the basis of the percentage of marks obtained by them even when the the candidates appeared for examination in the subjects part by part?

Sri Y. Sivarama Prasad.

1. For the year 1961-62, the Rules in the *Andhra Area* provided for the consideration of candidates who have passed the various parts of the qualifying examination in more than one attempt, for selection to the pre-Medical Course, while in *Telangana Area*, the restriction was to the effect that a candidate should have passed the qualifying examination in one attempt, which need not necessarily be the first one.

2. The same rules are being continued this year also, ie., for 1962-63.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్షా, దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు ఈ సమాధానం ఆరునెలల తరువాత వచ్చింది. పరీక్షలు అయిపోయినాయి ఏప్రిల్ రెండవ తేదీన. ఈ విషయమై నేను ఇంతకు ముందు Short-notice question యిచ్చినాను. అది అర్జంటని మంత్రిగారికి పంపినాను. కాని దానికి Answer యిప్పుడు యిచ్చినారు. విద్యార్థులకు చాలా యిబ్బందులు కలుగుతున్నాయని మంత్రిగారు గుర్తిస్తారా ?

శ్రీ వై. శివరామప్రసాద్:—ముందుగా విద్యార్థులకు తెలియ పరచడము జరుగ లేదు. కనుక నే గత సంవత్సరం మోస్తరుగానే యీ సంవత్సరం కూడ ఎడ్మిషన్స్ చేయబడునని తెలియ పరచడం జరిగింది. ఆవిధంగానే యిప్పుడు చేస్తున్నాము.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్షా, గత సంవత్సరమే దీనిపై కొంత గందరగోళం జరిగింది. మొదట ప్రభుత్వము తన విధానం నిర్ణయించు కున్నది. కాని యింత ఆందోళన జరిగిన తరువాత మరొక పద్ధతిలో సెలక్షన్లు పెట్టింది. దీనిని part by part అమలు జరుపుతారా లేక ఒకసారేనా? ఈ సంవత్సరం తెలియక హడావుడిగా తిరిగి మారిస్తే ప్రయోజనం లేదని నా ఉద్దేశ్యం. ఇలాంటి ఆలస్యం ఇకముందు జరుగకుండా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వై. శివరామ ప్రసాద్ :—అధ్యక్షా, ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో ఏ మార్పులు చేయాలన్నా రీజియనల్ కమిటీ ఆమోదం కావాలి. దానికి టైము లేదు. తెలంగాణా-ఆంధ్ర ప్రాంతాలలోని రూల్సును యూనిఫార్మ్‌గా చేయడానికి కూడా టైము లేదు. అందు చేతనే యిప్పుడు గత సంవత్సరపు పద్ధతులే అవలంబించ బడినవి. ఇకముందు ఏవైనా మార్పులు వుంటే ముందుగానే తెలియ పరచ బడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఇప్పుడు వున్న పద్ధతి ఆంధ్ర ప్రాంతంలో రాబోయే పరీక్షలకు ఉపయోగంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోందా ? ఇప్పు డేపద్ధతి అవలంబిస్తారో ముందుగా తెలిస్తే రాబోయే సంవత్సరానికి స్టూడెంట్సు చదువుకోడానికి facilitate చేస్తుంది. రాబోయే సంవత్సరం కొన్ని categories వరకే యీ పద్ధతి అవలంబిస్తానన్నది. కావలసివస్తే దీనిని ముందు సంవత్సరం మార్చుకోవచ్చు.

శ్రీ వై. శివరామ ప్రసాద్ :—టైమును బట్టి చేయడం జరుగుతుంది తగిన వ్యవధి వుంటే పిల్లలందరికి తెలియ పరుస్తారని తమకు మనవి చేస్తున్నాను

REVISION OF SCALES OF PAY OF COMPOUNDERS.

90—

*131 Q.—*Sri V. SriKrishna* :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(*a*) whether the Government constituted a committee as per G. O. Ms. No. 2908, Health, dated 20-12-1960 to examine the question of revision of scales fof pay of compounders ;

(*b*) whether that committee made any recommendations to the Government ; and

(*c*) if so, the action taken by the Government thereon ?

Sri Y. Sivarama Prasad :—(*a*) The answer is in the affirmative.

(*b*) The Committee has not yet submitted its report to Government.

(*c*) Does not arise.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఈ కమిటీని 1960 డిసెంబరులో వేశారు. ఇది 1962 జూన్. ఒకటిన్నర సంవత్సరాలయింది. ఇంతవరకు రిపోర్టురాలేదు. ఇంత ఆలస్యం జరగటానికి కారణం ఏమిటి ? Anomalies ను సరిచేయడానికి అలాగే Pay Committee coverచేయనటువంటి కొన్ని categories of services కు ఒక కమిటీవేసి $1\frac{1}{2}$ సంవత్సరాలయింది. యింతవరకు రిపోర్టు రాకపోవడం వల్ల Medical Employees Union ఈ విషయమై మెమోరాండం సమర్పించింది. ఈ విషయమై తగుశ్రద్ధ వహించకపోవడానికి కారణం మంత్రిగారు సెలవిస్తారా?

శ్రీ వై. శివరామప్రసాద్ :—అధ్యక్షా, Pay Committee recommendations లో కొన్ని లోపాలున్నాయని 1960 లో ఒక కమిటీ ఏర్పరచడం జరిగింది. Terms of reference ను గురించి పరిసర రాష్ట్రాలనుండి కొంత information తీసుకొని రావలసివచ్చింది. ఇప్పుడు పరిశీలన జరుగుతోంది. అందువల్ల కొంత ఆలస్యం అయింది. Compounders జీతాలవిషయమై కూడా విచారణ జరిపించి D. A. వగయిరాలు కొంత ఎక్కువచేసి వారికి లాభంచేకూర్చ బడుతుందని మంవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, T. B. Mental infections diseases హాస్పిటల్స్‌లో వున్న సిబ్బందికి డి. ఎ. తోపాటు risk allowance యివ్వడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :— ఇంతవరకు అటువంటి ప్రతిపాదనలేదు. ఆలోచిస్తాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఈ కమిటీ మెంబర్ల పేర్లు తెలియపరుస్తారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :—అధ్యక్షా, మెంబర్ల పేర్లన్నీ ఇక్కడ లేవు. డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ దీనికి అధ్యక్షులుగా వున్నారు. అంచె యాషనివారి అజమాయిషీలో జరుగుతోంది,

శ్రీ వి. శ్రీకృష్ణ:— అధ్యక్షా, ఇప్పటికి చాలా దీర్ఘకాలపు ఆలస్యం జరిగింది. ఈ కమిటీ ఫలానా తేదీలోగా రిపోర్టు పంపించాలాని ప్రభుత్వం ఆదేశించలేదా? ఒకవేళ ఆ టైములోగా పంపకపోతె Extension of Time యిచ్చారా?

శ్రీ వై. శివరామప్రసాద్ :—అధ్యక్షా ఇంతవరకు Time నిర్దేశించబడలేదు. సాధ్యమయినంత త్వరగా వచ్చేటట్లు ప్రయత్నిస్తాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా యీ కమిటీ వేసి యిప్పటికే 18 నెలలు అయింది. యింతవరకు కమిటీ రిపోర్టు సిద్ధంచేయలేదు. ఈ కమిటీకి అధ్యక్షులుగా D. M. S గారు అనిచెప్పారు. అందుచేత యీ కమిటీ రిపోర్టు అతిత్వరలో వచ్చే ఆశలు ఏవీ కనుపించడంలేదు. D-M.S. గారు ప్రపంచమంతా టూర్లు చేస్తు అనేక పనులలో నిమగ్నులై వుంటారు, తొందరగా ఒక రిపోర్టు సిద్ధం చేయడానికి వేరే కమిటీని ఒక దానిని appoint చేస్తే బాగుంటుంది. అలా చేస్తారా?

శ్రీ వై. శివరామ్‌ప్రసాద్ :—అధ్యక్షా, ఆలస్యానికి కారణంకూడ గౌ॥ సభ్యులే మనవి చేశారు. ఇప్పుడు ఆ రిపోర్టు త్వరగా రావడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాము అని మనవి చేస్తున్నాను.

PRIMARY WEAVERS' CO-OPERATIVE SOCIETY IN CHIRALA TALUK.

91—

*273 Q.—*Sri J. L. N. Chowdary* (*Chirala*) :—Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether it is a fact that the value of a share in a primary weavers' co-operative society in Chirala taluk, Guntur district has been enhanced from Rs 25 to Rs. 100 ; and

(*b*) if so, the reasons therefor ?

The Minister for Industries (*Sri M. N. Lakshminarasayya*):—

(*a*) No, Sir.

(*b*) Does not arise.

CHIRALA CO-OPERATIVE SPINNING MILL.

92—

*353 Q.— *Sri J. L. N. Chowdary* :—Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) the names and address of the Board of Directors of Chirla Co-operative Spinning Mill in Guntur district ; and

(*b*) what is the share capital so far collected from weaver's societies and from outside ?

Sri M. N. Lakshminarasayya :—(*a*) The names and addresses of the Board of Directors of the Chirala Co-operative Spinning Mills are :

1.	Sri Pragada Kotaiah, Ex-M.L.A. Nidubrolu	Chairman.
2.	,, Inumarthy Veerabhadra Rao, Rajahmundry	Vice-Chairman.

3.	Sri Damarla Ramakanta Rao, M.A.M.L.C., Mangalagiri	Director.
4.	,, Kunda Ramaiah, Jammalamadugu	Director.
5.	,, Sanda Narayanappa, Uravakonda ..	.. Director.
6.	,, Raparthy Jagannadha Rao, Godicherla	.. Director.
7.	,, P. A. Prasada Rao, Nidurbrolu ..	.. Director.
8.	,, Akkala Kotiah, Perala	Director.
9.	,, Gandhi Veeraraghavulu, Chirala	Director.
10.	,, Neeli Srinivasasulu Chetty, Kalahasthi	Director.
11.	,, Bhatta Kumaraswamy, Pedana	Director.
12.	,, Narni Rajveeraiah, Eluru	Director.
13.	,, The Registrar of Co-operative Societies, Hyderabad	Govt. Representative.
14.	,, The Director of Handlooms ,Hyderabad.	Do.
15.	,, The Financial Adviser (Industries), Finance Department, Hyderabad.	Do.
16.	,, Ravala Hariprasada Rao, B.A.B.L., Chirala	Director.

(*b*) The share capital collected upto 26th May 1962, is as follows :

	Rs.
(1) Individuals :	
(*a*) From Weavers (Community)	8,600
(*b*) Other communities.	15,100
(2) Weavers Societies (Primaries)	3,43,350
(3) Andhra Handlooms Weavers' Co-operative Society Ltd., Vijayawada.	2,50,000
(4) Andhra Co-operative Spinning Mills Ltd., Guntakal	3,00,000
(5) State Government	8,57,000
Rs.	17,74,050

MACHINERY FOR CHIRALA CO-OPERATIVE SPINNING MILL.

93—

354 Q.—*Sri J. L. N. Chowdary* :—Will the hon. Minister for Industries be plesed to state :

(*a*) whether tenders were filed and approved to purchase the machinery for the "Chirala Co-operative Spinning Mill" Chirala, Guntur district.

(*b*) is it a fact that old machinery already condemned in Bangalore Mills was purchased ;

(*c*) if so, the action taken by the Government to purchase new machinery ;and

(*d*) when the mill will go into production?

Sri M. N. Lakshminarasayya :—(*a*) Yes, Sir. The Mills have called for quotations for the machinery required, and the Board of management have taken decisions from time to time on the technical opinion given by the Spinnig Consultant of the Mills. Certain second hand machinery has however been purchased from M/s. Indian United Mills Ltd., Bombay direct by negotiation.

(*b*) The Mills have purchased only useful second hand machiney viz., Carding engines and roving frames on the expert advice of the Techinical person who is Spinning Master in the Netha Co-operative Spinning Mills. All other quipment is reported to be entirely new.

(*c*) The question of taking action does not arise, since the second hand machinery was purchased by the Mills only on the expert advice of the Spinning Master of the Netha Co-operative Spinning Mills, Hyderabad and will be quite servicable after reconditioning

(*d*) Likely by the end of 1962 or early in 1963

శ్రీ జె. ఎల్. ఎన్. చౌదరి :—ఫారిన్ ఫర్మ్సనుండి టెండర్స **call for** చేశారా.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—దానికి సంబంధించిన మిషన్లు వగైరాకు జపాన్ లోని మిస్సర్స టెక్స్టైల్ మెషీనరీ కార్పొరేషన్‌వారి ద్వారా ఆర్డరు యిచ్చారు. **Carding Engines, Roving Frames** మొదలైనవాటికి ఆర్డరు యిచ్చారు. ఆ బొంబాయిలో కొన్నవి కొద్ది తప్పితే మిగతావన్నీ కొత్తవే-ఫారిన్‌నుండి తెప్పించుటకు ఆర్డరు యిచ్చాము.

శ్రీ జె. ఎల్. ఎన్. చౌదరి :—బొంబాయిలో ఒక మిల్లులో **condemn** చేయబడ్డవి ఈ మిల్లుకు ఎందుకు పనికి వస్తాయి ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—అదే గత రెండు మూడు నెలలుగా వింటున్నాము. గడచిన నెలలో మన **Joint Secretary** గారిని మన **Chief Engineer** గారైన వెంకటకృష్ణయ్యర్ గారిని, ఇవి ఏమైనా పనికి వస్తాయా, ఇందులో నిజం ఎంతో అబద్ధం ఎంతో కనుగొనుటకై పంపించాము. వారు రిపోర్టు కూడా యిచ్చినట్లుంది. కాబట్టి **wait** చేస్తాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—వెంకటకృష్ణయ్యర్ గారంటే ఇరిగేషన్ ఇంజనీర్ గారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—అది పాతదా ! కొత్తదా ! పనికిమాలిందా ! పనికి వచ్చేదా ! అని కనుగొనడానికి ఏ ఇంజనీర్ అయినా సరే.

శ్రీ పి. సుందరయ్య :— అధ్యక్షా! నేత కంపెనీ యొక్క **Machinery Expert** గారితో **consult** చేశారు అన్నారు. ఈ శాసన సభలో ఇదివరకు వచ్చిన చర్చలను బట్టి, నేత స్పిన్నింగు మిల్లు ఇంతకన్న అధ్వాన్నంగా వున్నది,

అక్కడ mis-management వున్నది, ఆఫీసు బాగాలేదని తేలినది. అటువంటి కంపెనీలలో ఉన్నటువంటి ఇంజనీర్ certify చేస్తే కొనడం ఎంతవరకు సబబు? కొన్న ఖరీదు ఎంత? Recondition అయ్యేదానికి ఎంత అవుతుంది? ఈ రెండు జరిగిన తరువాత ఏమైనా ఉపయోగపడుతుందా? ఆ వివరములు ప్రభుత్వము వద్ద ఏమైనా ఉన్నాయా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—ఈ వివరములు తెలుసుకొనుటకు ఏమైనా పద్ధతి వుంటే చెప్పమనండి. అందరు పెద్ద ఉద్యోగులు—పెద్దలు 10, 15 రోజుల క్రిందటే పంపాము. Cabinet చర్చలో ప్రభుత్వంకూడా ఇది ఏ మంత బాగలేదు, ఈ వార్తలు అన్నీ ఈ విధంగా వస్తున్నాయి, satisfaction చేసుకోవాలని నేత స్పినింగు మిల్లులో వున్న Technical-man- సలహాతోనే కొన్నారు. వారిపైన ఏమో ఉన్నాయి, కొనవద్దంటారు. గొప్ప ఇంజనీర్, 70 సంవత్సరముల వెంకటకృష్ణయ్యర్ గారు వెళ్ళారు. వారు Irrigation Engineer అన్నారు. మనము ప్రపంచములో ఎవరిపైననో ఒకరిపైన విశ్వాసం వుంచాలి అని మనము పోతే మాత్రం మనకేమి technical knowledge వుంది. None of us are technically qualified to examine these things. The advice was given by a technical man and an expert and we wanted to verify it from the administrative point of view. Therefore we sent a Joint Secretary from the department here in the Secretariat and in addition a Mechanical Engineer with lot of experience. Their report is before the Government. But the report has been received in the Secretariat a few days back. Anyway we are taking steps to see and satisfy ourselves.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మనకు వున్నది ఇద్దరు ఇంజనీర్లు- ఒకరు సానిటరీ ఇంజనీర్ మరొకరు మెకానికల్ ఇంజనీర్ - ఇద్దరు Irrigation తో సంబంధమున్న వారే- ఒకరు నరసింహంగారు, మరొకరు వెంకటకృష్ణయ్యర్ గారు-, వెంకటకృష్ణయ్యర్ గారు eminent man-వారు వెళ్లిరావడం మంచిదని నా అభిప్రాయం.

Mr. Speaker:—I should thank Sri Vavilala Gopalakrishnaiah.

శ్రీ టి. నాగిరెడ్డి:—ముఖ్యమంత్రిగారు ఒక చిన్న ప్రశ్నకు సమాధానం యివ్వలేదు. Second-hand machine కొనడానికి ఎంత ఖర్చు చేశారు. దానిని re-condition చేయడానికి ఎంత ఖర్చు అవుతుందని వాళ్లు అనుకుంటున్నారు.

Sri N. Sanjiva Reddy:— I think the Deputy Leader must put a separate question, Sir. ఆ information ఇప్పుడు నావద్ద లేదు. I will certainly give the details.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఈ మిల్లు ప్రొడక్షన్‌లోకి వెళ్లే సమయం వస్తుంది. Recruitment జరుగుతుంది. Co-operative మిల్లులో Employment Exchange ద్వారా recruitment జరిగేదానికి ప్రభుత్వం ఏమైనా హామీ యిస్తుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—Co-operatives లో ప్రతిచిన్నదానికి ప్రభుత్వం Oterfere కాదు. తప్పనిసరి అయితే interfere కావాలి. కాని గుమాస్తా ఉద్యోగానికి, జవాన్ ఉద్యోగానికి interfere కాకూడదు. It is a Co-operative Mill. We would like the Co-cperative institutions to take the initiative and develop.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—నేను identification కోసం స్పిన్నింగు మిల్లు సంబంధంలో వెంకటకృష్ణయ్యర్ గారు ఎవరని అడిగాను. అది ఏదో సంజీవరెడ్డిగారికి reflect కావడం, అంతేకాక్క గోపాలకృష్ణయ్యగారు certificate ఇవ్వడం, నేను ఏదో రిమార్కు pass చేసినట్లుగా వుంది. నాకు అటువంటి ఉద్దేశం ఏమి లేదు.

ANDHRA PRADESH MINING CORPORATION

94—

*444 Q.—*Sri V. Visweswara Rao*:—Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether the Government established Andhra Pradesh Mining Corporation ;

(*b*) if so, the authorised capital ;

(*c*) whether any research was started on behalf of the corporation and

(*d*) whether the Gandrayi iron ores are working on behalf of this corporation ?

Sri M. N. Lakshminarasayya:—(*a*) Yes, Sir.

(*b*) Rs. 50 lakhs.

(*c*) No, sir.

(*d*) The Gandrai iron ore deposits are being worked by the Corportion.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—మొన్న కూడా ఇటువంటి ప్రశ్న వచ్చినప్పుడు research చేస్తున్నామని చెప్పారు. ఇవ్వాళ్ల ఈ ప్రశ్నలోని 'c' కి సమాధానం లేదు అని చెప్పారు.

శ్రీ యం. లక్ష్మీనరసయ్య:—మొన్న కూడా research చేస్తున్నామని, నేను చెప్పలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—ఎగుమతి ఎవరిద్వారా చేస్తున్నారని?

డా॥ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—State Trading Corporation ద్వారా చేస్తున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అది ఒక private company కి lease కు ఇచ్చారు, చాలా తక్కువ amount కు lease కు ఇవ్వడం జరిగింది. అప్పుడు చాలా కాలం ఆలోచించి lease కు ఇవ్వకూడదని కూడా నిర్ణయించారు.

High Court లో tenders సరిగా పలకక పోవడం వల్ల ఒక writ petition కూడా file చేశారు. Tenders వలన కూడా చేయడం పొరబాటని High Court opinion వస్తే, అప్పుడు వేరే corporation ఒకటి పెట్టి దాని ద్వారా వ్యవహారం చేస్తున్నట్లు ఒక నలుగురు private individuals కు lease కు ఇవ్వడం జరిగింది tenders పిలవకుండానే. ఆ procedure అంతా కూడా illegal గా జరిగింది. చాలామందికి మంత్రిగా ఉన్నవాళ్లకు కూడా ఇది తెలుసు. అయినప్పటికి కూడా, అదే lease continue చేస్తున్నారు. అందువల్ల ఈ corporation నామకహా పెట్టినారు. దాని leases అన్నీ నలుగురు individuals చేతిలోకి పోయింది. దానికి కొన్ని లక్షల రూపాయలు ఆదాయం ప్రభుత్వ చర్య వల్ల వస్తున్నది. ఈ procedure అంతా illegal అని High Court decision ఇస్తే, దానిని త్రుణీకరించి, bypass చేసి ఈవిధంగా lease కు ఇవ్వడం జరిగింది. అందువల్ల దీనిని పునరాలోచించి ఇప్పుడు ఉన్న పద్ధతిని ఆపివేసి, గవర్నమెంటు direct గా దీనిని తీసుకోడానికి ప్రయత్నం చేస్తుందా?

శ్రీ డా. ఎం ఎన్. లక్ష్మీనరసయ్య :—ఆలోచన చేస్తామండి.

శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు :—నిన్న ప్రశ్నలకు సమాధానం చెప్తుతూ, ఒక iron factory start చేయడానికి licence ఇచ్చారనికూడా చెప్పారు. ఇక్కడ ఉన్నటువంటి iron ore అంత కూడ ఇతర దేశాలకు export అయిన తరువాత, అక్కడ factory's iron ore కూడా దొరకడం కూడ కష్టం అవుతుంది, అటు వంటప్పుడు దీనిని export చేయకుండ ప్రభుత్వము ఆలోన చేస్తుందా ?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఆ plant పెట్టాలని కూడ ఆలోచన ఉన్నది. Iron ore అంత శీఘ్రంగా అయిపోదు. అక్కడ చాలా ఉన్నది.

శ్రీ జి. లచ్చన్న :—ఈ సందర్భంలో ఇది వరకు industries మంత్రిగా ఉన్న కీ. శే. కైన కళా వెంకటరావు గారు ఇప్పుడు గౌరవ సభ్యులు పిల్లల మర్రి వెంకటేశ్వర్లు గారు వేసిన ప్రశ్నకు సంబంధించే ఆ నాడు ప్రభుత్వమే ఒక factory ని ఏర్పాటు చేయడానికి మేము ఆలోన చేస్తున్నామని, దానికి తగిన చర్య తీసుకొంటున్నామని, private individuals కు permits (collection permits కూడ) ఇవ్వము అని చెప్పారు. కాని వాస్తవానికి State Trading Corporation తరఫున export permit holder అయినప్పటికీ, corporation ఏమో private individuals కు lease కు ఇచ్చి ఆ పని private individuals వల్లనే జరుగుతున్నది ఈ corporation నామకహా ఉన్నదనే చెప్పవలసి ఉంటుంది కనుక, ఇప్పుడు అది expect చేయికుండ, ఇక్కడే ఒక industry ని develop చేయడానికి ప్రభుత్వమే మైన తీవ్రంగా దానిని గురించి ఆలోచిస్తుందా ?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఇక్కడ Iron Plant ఒకటి పెట్టాలని ఒక industry పెట్టాలని ఆలోచన ఉన్నది.

PERMITS FOR CONSUMPTION OF LIQUOR.

95

*429 Q.—*Sri V. Visweswara Rao:* Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :

(*a*) the number of permits issued for the consumption of liquor in the State during the year 1960-61 and 1961-62 ;

(*b*) whether the consumption of foreign liquor has increased ;n Hyderabad and Secunderabad during the years 1960-61 and 1961-62 and

(*c*) if so, the reasons therefor ?

The Minister for Excise and Prohibition (*Sri M.R. Appa Rao*) :
(*a*) 292 permits were issued for 1960-61 and 287 permits were issued for 1961-62. Applications are considered strictly under the Law and the rules framed thereunder. There is no change in policy.

(*b*) The answer is in the affirmation.

(*c*) The increase of the consumption of liquor is based on the demand and purchasing capacity of the consumers.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం permits పెరిగాయని మంత్రిగారు సెలవిచ్చారు. అవి పెరగడానికి కారణాలు ఏమిటి ? ఈ permits అన్నీ strict గా ఇచ్చామని చెప్పుతున్నారు. గత సంవత్సరం ఇవ్వనటువంటి వారికి medical rules relax చేసి ఇచ్చారా, లేక పోతె వారికి ఇవ్వడంలో medical కారణాలేమిటో సెలవిస్తారా ?

Sri M. R. Appa Rao :-The applications were considered strictly under law and the rules framed thereunder. There is no change in the policy.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—నా point, నిరుడు సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఆ సంఖ్య పెరిగిందన్నారు. తరువాత strict గా ఇస్తున్నామని చెప్పుతున్నారు. గత సంవత్సరం డాక్టరు certificate ఇవ్వనన్నవారికి ఈ సంవత్సరం ఎట్లా ఇచ్చారు ? దానికి కారణాలేమిటి ? కొత్తవాళ్లకు ఇవ్వడానికి కారణాలేమిటో చెప్పుతారా :

Sri M. R. Appa Rao:— I have already told the House that the permitsare granted strictly under law and there is no change in the policy. What more does the hon. Member want ?

ఒక గౌరవ సభ్యుడు :—హైదరాబాదులో ఈ liquor అమ్మడం పెరిగిందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ వచ్చిన తరువాత ఏ రేటున పెరిగిందో వివరంగా సెలవివ్వగలరా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—separate question వేయండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— Law ఏమి మార్చలేదని అన్నారు. medical certificates పైన ఇస్తున్నారని అన్నారు. మరి ఈ సంఖ్య పెరగ

డానికి కారణం, purchasing capacity increase అయిందా, లేకపోతే drinikng capacity increase అయిందా ?

Sri M. R. Appa Rao :-There is increase in both.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, ఎటువంటి medical certificates కావాలని అడుగుతున్నారు.

Sri M. R. Appa Rao :—Same as before. Ttheie is no change.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఇదివరకు విషయం మాకు తెలియదు. ఎప్పుడు దానికి దరఖాస్తు పెట్టుకోలేదు.

(No answer)

శ్రీ కె. ఎల్. నరసింహారావు :—ఈ అనుమతి పొందిన వారిలో, మద్యపాన నిషేదాన్ని implement చేసే department కు సంబంధించిన ఆఫీసరుగాని, అంతకన్న పెద్దవాళ్లు గాని ఉన్నారా ?

Sri M. R. Appa Rao :—No information about it here.

శ్రీ చిన్న వెంకన్న :— ఈ permits ఇచ్చేదానివల్ల ప్రభుత్వానికి లాభమున్నదిగదా మరి అందరికి permits ఇస్తే, అందులో తప్పేమి ఉన్నదని సాధారణంగా ప్రజలు అనుకొంటున్నారు. కనుక ఆవిధంగా అందరికి ఇవ్వడంలో నష్టమేమిటో సెలవిస్తారా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—అందరికి ఇస్తే ఈ మద్యనిషేధమే అక్కరలేదు కదండి. కనుక ఆరోగ్యంకోసం అవసరమైన వాళ్ళకు ఇస్తున్నాము.

PROCEEDINGS AGAINST THE CHAIRMAN OF NARAYANKHED MUNICIPAL TOWN COMMITTEE.

96—

*328 Q.—*Sri Ramachandra Rao Deshpande* (Narayankhed):— Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(*a*) whether any crimiral proceedings were taken against the Chairman of Narayankhed Municipal Town Committee, Medak district for the alleged criminal misappropriatin of the municipal funds to the extent of Rs. 24,000 or more although the first information report has been issued in March 1961 to the Government ; and

(*b*) if not the reasons thereof ?

The Minister for Municipal Administration (*Sri A. Venkataramayya*) :—(*a*) The answer is in the affirmative.

(*b*) Does not arise.

(అ) చర్యగైకొనబడినది.

(ఆ) ఉత్పన్నంకాదు.

Sri Ramachandra Rao Deshpande:—Has any action been taken to recover the amounts ?

శ్రీ ఎ. వెంకటరామయ్య :— అవి వసూలుచేయడానికి చర్యతీసుకొన బడింది.

Sri Ramachandra Rao Deshpande :— What is the action that has been proposed ?

శ్రీ ఎ. వెంకటరామయ్య:—వచ్చినటువంటి రిపోర్టుమీద అన్నివిషయాలను గురించి action తీసుకోవలసిందని orders ఇవ్వబడినవి.

శ్రీ జి. లచ్చన్న :— తీసుకొంటున్న చర్యయొక్క nature ఏమిటో సెలవిస్తారా ?

శ్రీ ఎ. వెంకటరామయ్య :— వారిదగ్గరనుండి డబ్బు రాబట్టడానికి చర్య తీసుకొనడము, తరువాత, criminal గా action తీసుకోవడం జరుగుతుంది,

Sri Ramachandra Rao Deshpande:— What is the nature of the criminal action proposed; Is it by way of prosecution or by any other thing ?

శ్రీ ఎ. వెంకటరామయ్య :—Legal గా విచారణ అయిన తరువాత, rules ప్రకారం చర్య తీసుకొనబడుతుంది.

శ్రీ జి. లచ్చన్న :— ఏవిధమైన చర్య తీసుకొంటారనేదానికి వారు స్పష్టంగా చెప్పలేదు.

(No Answer)

WATER SUPPLY SCHEME FOR PODILI

97—

* 470 Q. *Sri K. Guruswamy Reddy* (*Kanigiri*) *:* Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(*a*) whether the Government issued orders for the detailed investigation of the water supply scheme for Podili, Nellore district*:*

(*b*) if so, when ;

(*c*) the estimated expenditure for the said work ; and

(*d*) whether the detailed investigation in respect of the same has been completed ?

Sri A. Venkataramayya:—(*a*) The answer is in the negative.

(*b*) Does not arise.

(*c*) As per the preliminary report, the estimated cost of the scheme with well as source is Rs. 3.80 lakhs to install and Rs. 57,000 to maintain annually and Rs. 5.98 lakhs to install and Rs. 60,000 to maintain annually with Bondaleru river as source.

(*d*) The question of sanctioning detailed investigation will be considered if the Panchayat agrees to deposit investigation charges and Commissioner of Panchayat Raj has been asked to inform the Panchayat accordingly.

(ఎ) లేదు.

(బి) పై సమాధానాన్నిబట్టి ఈ ప్రశ్న ఉద్భవించదు.

(సి) Chief Engineer పంపించిన preliminary report ప్రకారం పోదిలి పంచాయితీ నీటిసరఫరా పథకం; బావి ఆధారంతో అనులుపరుచుటకు 3 లక్షల, 80 వేల రూపాయలు అంచనా వేయబడింది. దాని సంబంధ నిర్వహణ ఖర్చుకు 57 వేల రూపాయలు అవుతుంది. గడ్డలేరునది ఆధారంతో అమలుజరుపబడే పథకం 5 లక్షల, 98 వేలు అంచనా వేయబడింది. సంబీనా, దీని నిర్వహణకు ఖర్చు 60 వేల రూపాయలు.

(డి) Detailed investigation మంజూరుచేయు విషయం, పంచాయతీ investigation ఖర్చులు చెల్లించిన పక్షమున పరిశీలించబడును. పంచాయితీరాజ్య కమీషనరుకు ఈ విధముగా పంచాయితీకి తెలియజేయవలసిందిగా ఆదేశింప బడినది.

SLUM CLEARANCE IN THE TWIN CITIES

98—

*488 Q.—*Sri P. Gunnayya* (Kothur) :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(*a*) whether the Government have prepared any scheme for clearance in the twin cities of Hyderabad and Secunderabad ; and

(*b*) if so, the estimated expenditure therefor ; and

(*c*) the amount of expenditure incurred towards slum clearance during 1961-62 ?

Sri A. Venkataramayya :—(*a*) The answer is in the affirmative

(*b*) Rs. 46.27 lakhs.

(*c*) Rs. 0.73 lakhs.

TOWN COMMITTEES OF CERTAIN TALUKS OF NALGONDA DISTRICT.

99—

*886 Q.—*Sri K. Ramachandra Reddy* :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(*a*) when the last elections to the Town Committees of Devarakonda, Huzurnagar, Ramannapet and Miryalagudem taluks of Nalgonda district have taken place ; and

(*b*) when the Government propose to conduct the elections to the said Town Committees?

Sri A. Venkataramayya :—(*a*) During 1953-54

(*b*) During October or November, 1962

శ్రీ కె. రామచంద్రారెడ్డి :—ఇన్ని సంవత్సరములుగా ఎలెక్షన్సు జరప కుండా ఉండడానికి కారణం సెలవిస్తారా ?

శ్రీ ఎ. వెంకటరామయ్య :—జనరల్ ఎన్నికలు అయిన తరువాత వాటి యొక్క ఎన్నికలు జరపాలని అనుకొన్నారు.

శ్రీ కె. రామచంద్రా రెడ్డి:—ఒకసారి కాదు, రెండుసార్లు జనరల్ ఎన్నికలు జరిగినవి. ఇంతకాలం ఎందుకు ఎన్నికలు జరపకుండ ఉన్నారో తెలియజేయాలి.

శ్రీ ఎ. వెంకటరామయ్య :—1960 సం॥ తరువాత ఎన్నికలు జరపాలనుకున్నప్పుడు, 61 సెన్సస్ ప్రకారం డి-లిమిటేషన్ జరపాలని ముందు అనుకున్నారు. డి-లిమిటేషన్ జరపకపోవటంవల్ల ఎన్నికలు జరుపుట ఆలస్యమైనది. తరువాత జనరల్ ఎన్నికలు వచ్చాయి. అవి అయిపోయినందున ఇప్పుడు ఎన్నికలు జరపటానికి ఆర్డర్సు యివ్వబడినవి.

GOVERNMENT QUARTERS TO THE TELANGANA NON-GAZETTED OFFICERS.

100—

*499 Q.—*Srimati A. Kamaladevi (Alair)*:—Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state :

(*a*) the date on which the G. O. laying down that the Telangana non-gazetted officers are also entitled for the allotment of Government quarters has been issued ;

(*b*) if so, whether the said G.O. has been communicated to all the Government Offices in Hyderabad city ;

(*c*) if so, the number of non-gazetted employees of Andhra and Telangana respectively to whom Government quarters have been allotted in Hyderabad city ;

(*d*) whether combined priority list of Andhra and Telangana employees has been prepared for the purpose of the allotment of quarters ; and

(*e*) In view of the fact that the maintaining of such a combined list is resulting in delay in the allotment of quarters to the Telangana employees, whether the Government propose to earmark a special quota for such employees to ensure housing facilities to them ?

[The Minister for Law and Information deputised the Minister for Religious and Charitable Endowments and answered the Questions]

The Minister for Law and Information (*Sri P. V. Narasimha Rao*) :

(*a*) 8-9-1959.

(*b*) The order was communicated to the Controller of Accommodation only.

(*c*) The details of quarters allotted to Andhra and Telengana non-gazetted employees are as follows ;

(*a*) *Government quarters :*

	Superintendents quarters.	*Clerks quarters*
Andhra employees	179	733
Telengana employees	5	23

(*b*) *Low Income Group Industrial Labour, etc. houses :*

	SRTs	*2Rts.*	*3RTs*
Andhra employees	672	266	120
Telengana employees	51	29	8

(*d*) Yes.

(*e*) The quarters are being allotted according to a combined priority list and there is no delay in the allotment of quarters to Telangana personnel. The question of reserving a special quota for them does not, therefore, arise. The existing disparity is because all Andhra employees came to the city from Kurnool and elsewhere while most of the Hyderabad employees were already in the city on 1-11-1956.

శ్రీమతి ఎ. కమలాదేవి :—1959 G. O. కంటే ముందు ఇంకొక G. O. ఉండెనా, దానిని రద్దుచేయటానికి కారణం ఏమిటి ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అంతకుముందు G. O. లేదు. మొదటిసారి తెలంగాణావారికి యీ హక్కును కల్పిస్తూ యిచ్చిన G. O. తేది 8-9-59 అని మనవిచేశాను.

శ్రీమతి ఎ. కమలాదేవి :—ఆ G. O. ను అన్ని ఆఫీసులకు సర్క్యులేట్ చేయలేదని తెలుస్తోంది. Non-gazetted officers ఇండ్లకొరకు ఏ basis పైన applications పెట్టుకోవాలి ?

శ్రీ పి. వి. నరసింహారావు:—అది మరియొక్క income-group ప్రకారం, జీతాలనుబట్టి దరఖాస్తు పెట్టుకోవాలి. కంట్రోలర్ ఆఫీసులో నోటీసుబోర్డుపైన పెట్టారు. దరఖాస్తులు పెట్టుకొన్నారు. categories ప్రకారం list తయారయి ఉన్నది.

శ్రీమతి ఎ. కమలాదేవి :—1956 లో Andhra employees కు ఇళ్ళు allot చేయటం జరిగింది. ఈ G. O. 1959లో వచ్చింది. ఇప్పుడున్న list ను బట్టిచూస్తే Telangana non-gazetted officers పేర్లు క్రిందకు వస్తాయి. Serial ప్రకారం చూస్తే త్వరగా ఇండ్లు దొరకవు. అందుచేత ఇకముందు allot చేసే ఇండ్లకైనా ఇప్పుడున్న list రద్దుచేసి తిరిగి applications పిలుస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— అంటే ఇదివరకు ఉన్న ఆంధ్ర ఆఫీసర్ల లిస్టు పైన ఉంటుంది, తరువాత తెలంగాణావారి పేర్లు వస్తాయనా ? అటువంటి ఇబ్బంది ఉంటే ఆలోచిస్తారు.

శ్రీమతి ఎ. కమలాదేవి :— ఆంధ్రప్రదేశ్ ఏర్పడి అయిదేళ్ళు అయిపోయినది. ఆంధ్ర N. Gos. అందరికీ allot అయినవి. ఇప్పటికైనా ⅛, 2/3, కోటా ప్రకారం allot చేసే అవకాశం ఉంటుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— మొట్టమొదట Andhra Employees అందరికీ allot చేసిన తరువాతనే G. O. వచ్చి combined list తయారైనది. దానిప్రకారం యివ్వటం జరుగుతోంది. దరఖాస్తులు పెట్టుకొన్నవారికి accommodation ఉన్నకొద్దీ యివ్వటం జరుగుతోంది. అందువల్ల వేరే quotas పెట్టవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోంది.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE.

re: CRITICAL SITUATION DUE TO THE FIRE ACCIDENTS IN VUYYUR VILLAGE IN KRISHNA DISTRICT.

Mr. Speaker :—Sri Portharaju wants to draw attention of the hon. Minister for Revenue under Rule 74 with regard to a matter of urgent public importance, viz., discussing the critical situation that has arisen due to the fire accidents in Vuyyur village in Krishna District.

The Minister for Revenue (Sri N. Ramchandra Reddy) :—Sir, the matter may be posted to 25th June, 1962.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker:—There are two other notices under Rule 47, one in which Sri Vavilala Gopalakrishnayya and Sri P. Sundarayya and others want to draw the attention of the Hon'ble Minister for Irrigation and Power and another in which Sri K. V. Narayana Reddy wants to call the attention of the Hon'ble Minister for Education.

Sri A. C. Subba Reddy :—I have not got the full information as yet.

Mr Speaker : So, when shall I call it ?

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—మంత్రిగారు 25వ తేదీన చెప్పటానికి వప్పుకుంటె బాగుంటుంది. 25 రాత్రి నేను ఢిల్లీకి వెళ్ళవలసి యున్నది.

పబ్లిక్ శాఖ మంత్రి (శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి) :— ఇంకా Information రావాలి. 29వ తేదీన తీసుకొందాము. ఈ 7 రోజులలో ఏమీ రిట్రెంచ్‌మెంట్ ఉండదు.

శ్రీ పి. సుందరయ్య :— రిట్రెంచ్ అయినవారి సంగతి ఏమిటని మా బాధ. Information తెప్పించటానికి ఇంకా మూడు రోజులు టైమున్నది. 25న ఇక్కడ ఈ విషయాన్ని తీసుకొనుటకు ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు.

Mr. Speaker:— I have got one difficulty so far as the notices calling attention of the Ministers are concerned. The rule is very clear and it is mandatory also that not more than one shall be called in one sitting and unless the rule is amended, I have got to follow the rule. Mr. Sundarayya was telling that in the past Sri Kaleswara Rao wa

even allowing three or four at times. The rule is mandatory and I do not think any convention can override the rules of the Assembly. Of course, you have recourse to the Rules Committee for amending the rules for allowing three or four every day. I have no objection.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి) :— Information సిద్ధంగా ఉండి యివ్వగలిగితే మాకు సంతోషమే. అప్పుడు రెండు మూడు subjects తీసుకొనినా బాగానే ఉంటుంది. కాశీశ్వరరావుగారి టైములో Question Hour అయిన తరువాత ఒక గంటసేపు Speaker's Hour అని జరుగుతూ ఉండేది. కాని మావద్దకూడ ఎక్కువ information ఉండాలిగదా. Information తెప్పించాలని P. W. D. మంత్రిగారు చెప్పారు. అది wireless messages ద్వారా తెప్పించేదికాదు. మాకు 25వ తేదీకి information వస్తే తప్పక యిస్తాము. మేము ఏదో చెప్పాలంటే అసంపూర్తిగా ఉంటుంది; తెలియదని చెప్పాల్సి ఉంటుంది.

There is no question of keeping it back. If by any chance.... It will not be complete. Therefore, we will try to get it if it is available and it will be given on 25th, or else, you can postpone it.

If more time is taken for these call attention notices, other governmental work will suffer.

మిస్టర్ స్పీకర్ :—నేను చెప్పేది అదికాదు. రూలు ప్రకారం రోజుకు ఒకటికంటె ఎక్కువ పిలవటానికి వీలులేదు.

Therefore, I stick to the principle of taking one a day.

శ్రీ యన్. సంజీవరెడ్డి :— ప్రతి రోజు ఒకటికంటె ఎక్కువ తీసుకుంటే మిగిలిన పని suffer అవుతుందని ఆ రూలు పెట్టిన ఉద్దేశం. ఒక గంటసేపు ఇదే పని అయితే మిగతా పని suffer అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా ! ఇప్పుడు చీఫ్ మినిస్టరు గారు చెబుతూ కాశీశ్వరరావు గారి టైములో Question - Hour తర్వాత Speaker's Hour అని జరుపుతూ ఉండేవారని చెప్పటం, అది ఏమాత్రం న్యాయంకాదు.

శ్రీ యన్. సంజీవరెడ్డి :— అధ్యక్షా ! అది తప్పుగా చెప్పినదికాదు, గౌరవంగా చెప్పినాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నాకుకూడ భాష అర్థం అవుతుంది, అధ్యక్షా ! అందువల్ల ఆ మాట అనడం aspersion క్రిందకివస్తుంది. పైగా ఆయన చనిపోయిన తరువాత, అందరికీ గౌరవం ఉన్న మనిషి మీద చెప్పటం భావ్యంకాదు. Speaker's Hour అనేదిలేదు. అందువలన Calling Attention మొదలైన వాటిమీద ఇదివరకు చూపించబడిన liberalism ఇప్పుడు కూడ చూపించాలని నా కోరిక.

Mr. Speaker :—Consistent with the rules, I am prepared to be very liberal and I mean sympathetic.

శ్రీ పి. సుందరయ్య :— రూల్సు ఉన్నవి. లేవని చెప్పటంలేదు. రూల్సుకు ఇచ్చే వ్యాఖ్యానం ఏమిటి అన్న విషయంలోనే అభిప్రాయభేదం వస్తున్నది. అన్నింటికన్నా సుప్రీమ్ రూలు ఒకటి ఉంది. అదేమిటంటే —

If the Speaker considers, he can waive any rule and use discretion.

A motion for calling attention to matters of urgent public importance అనేదానిని కేవలం ఇన్‌ఫర్మేషన్ కొరకు మాత్రమే తీసుకురావటం లేదు. కొన్ని విషయాలు అర్జంట్ పబ్లిక్ ఇంపార్టెన్స్ కలిగిఉంటాయి. Matters of urgent public importance ఉన్నప్పుడు యీ మోషన్ ఇవ్వటం జరుగుతుంది. ఇప్పుడు ఎలక్ట్రిసిటీ క్వశ్చన్ వచ్చింది. కొన్ని సర్కిల్స్‌మూసి వేశారు. అందువల్ల కొన్ని ప్రాబ్లమ్స్ వస్తున్నవి, దానిమీద ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదని మేము యీ మోషన్ ఇవ్వటం జరుగుతున్నది. దానిమీద ఫలానా చేస్తున్నాము ఫలానా పని చేయటంలేదు—అని మంత్రిగారు చెబితే మనకు సంతృప్తికరంగా ఉండటమేగాక, ఆ విషయంలో ఏమి జరుగుతున్నదో ప్రజలకుకూడ తెలుస్తుంది. అందుచేత మంత్రిగారు "50 స్థానాలనుండి ఇన్‌ఫర్మేషన్ వచ్చింది, ఇంకా నాలుగు స్థానాలనుండి ఇన్‌ఫర్మేషన్ రాలేదు కాబట్టి నేను చెప్పలేదు" అని అనటం సవ్యమైన విషయం కాదనుకోండి. పబ్లిక్ ఇంపార్టెన్స్ ఉన్న సబ్జెక్ట్‌ను, ప్రజలు ఆందోళన చెందుతున్న సబ్జెక్ట్‌ను శాసనసభ వేదికనుండి ఫోకస్ చేసే ఉద్దేశ్యంతో యీ "కాలింగ్ ఎటెన్షన్" మోషన్ ఉన్నది. ఇక మీరు రోజుకు ఒకటిమాత్రమే తీసుకొంటామంటే—మెంబర్సు ఇక యీ కాలింగ్ ఎటెన్షన్ మోషన్ అన్నది వదలివేసి, ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకు రావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతకంటే మెంబర్స్‌కు వేరే గత్యంతరం లేదు...............

Mr. Speaker :—We will consider about it on 25th. We have only three minutes now and we will take it up on 25th.

Sri P. Sundarayya:—The practice is that the Member who gives the call attention notice is allowed three or four minutes to make his statement ......

Mr. Speaker:—We will consider about that on 25th. I am also postponing the other motions to 25th.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

AMENDMENT TO THE MADRAS PUBLIC SERVICE COMMISSION REGULATIONS, 1950 AS ADAPTED IN ANDHRA PRADESH.

G. O. *Ms. No.* 680, *General Administration* (*Services-A*), *dated* *dated* 21-4-1962.

The Chief Minister (*Sri N. Sanjiva Reddy*) :—Mr. Speaker, Sir, I beg to lay on the Table a copy of notification issued with G. O. Ms. No 680, General Administration (Service-A), dated 21-4-1962 making an amendment to the Madras Public Service Commission Regulations

1950 as adapted in Andhra Pradesh in accordance with caluse (5) of Article 320 of the Constitution.

Mr. Speaker :—Paper laid on the Table.

RULES AND AMENDMENTS MADE UNDER SECTION 69 (1) OF THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS ACT, 1959.

The Minister for Planning (Dr. M. Chinna Reddy) :—Mr. Speaker Sir, I beg to lay on the Table under sub-section (2) of section 69 of the, Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of the rules and amendments made in exercise of the powers conferred by Sub-section (1) of Section 69 of the said Act, and notified in the following issues of the Andhra Pradesh Gazette :

Rules issued in G. O. Ms. No. and Date.	Date of the Gazette.
1. G. O. Ms. No. 777 P & L.A. (Pts. II) dated 15-5-1961.	Rules supplement to Part I dated 25-5-1961.
2. G. O. Ms. No. 975 P & L.A. dated 23-6-1961.	Rules Supplement to Part I dated 24-8-1961.
3. G. O. Ms. No. 1024 P & L A. dated 11-7-1961.	Rules Supplement to Part I dated 31-8-1961.
4. G. O. Ms. No. 1112 P . & L. A. dated 4-8-1961.	Rules Supplement to Part I dated 7-9-1961.
5. G. O. Ms. No. 1284 P. & L .A. dated 18-9-1961.	Rules Supplement to Part I dated 5-10-1961.
6. G. O. Ms. No. 1336 P & L.A. dated 29-9-1961.	Rules Supplement to Part I dated 2-11-1961.
7. G. O. Ms. No. 1366 P. & L. A. dated 7-10-1961.	Rules Supplement to Part I dated 26-10-1961.

Mr. Speaker :—Papers laid on the Table.

Dr. M. Chenna Reddy:—Mr. Speaker, Sir, I beg to lay on the Table under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of the rules and amendments made in exercise of the powers conferred by sub-section (1) of Section 69 of the said Act, and notified in the following issues of Andhra Pradesh Gazette.

Rules issued in G. O. Ms. No. and Date.	Date of the Gazette.
1. G. O. Ms. No. 150 P . & L. A., dated 29-1-1962.	Andhra Pradesh Gazette, Part I dated 22-2-1962.
2. G. O. Ms. No. 151 P . & L .A., dated 29-1-1962.	Andhra Pradesh Gazette, Part I dated 22-2-1962.
3. G. O. Ms. No. 156 P. & L . A., dated 29-1-1962.	Andhra Pradesh Gazette Rules Supplement Part I, dated 1-3-1962.

4. G. O. Ms. No. 158 P & L. A., dated 29-1-1962.	Andhra Pradesh Gazette Rules Supplement Part I, dated 1-3-1962.
5. G. O. Ms. No. 178 P. & L. A., dated 31-1-1962.	Andhra Pradesh Gazette Rules Supplement Part I, dated 15-3-1962.
6. G. O. Ms. No. 213 P & L. A., (Estt. II) dated 14-2-1962.	Andhra Pradesh Gazette Rules Supplement Part I, dated 1-3-1962.
7. G. O. Ms. No. 213, P. & L. A. (Estt. II) dated 27-2-1962.	Andhra Pradesh Gazette Rules Supplement Part I, dated 23-2-1962.

Mr. Speaker : Papers laid on the Table.

Notification issued under section 11 (1) of the Madras Motor Nehicles Taxation Act, 1931 and section 19 (1) of the Madras Motor Gvehicles (Taxation of Passengers and Goods) Act, 1952.

The Minister for Labour and Transport (Sri B. V. Gurumurthy) :—Mr. Speaker, Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Madras Motor Vehicles Taxation Act, 1931 (Madras Act III of 1931) and under sub-section (2) of section 19 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 copies of the following Notifications issued under sections 11 (1) and 19 (1) of the respective Acts :

G. O. Number in which the Notification was issued.	Page Number and date of Part I of Andhra Padesh Gazette in which the Notification was issued. Page No.	Date.
G. O. Ms. No. 713, Home, dated 13-5-1957	945	30- 5-1957
G. O. Ms. No. 1519, Home, dated 26-9-1957	928	24-10-1957
G. O. Ms. No. 1534, Home, dated 27-9-1957	928	24-10-1957
G. O. Ms. No. 1557, Home, dated 30-9-1957	928	24-10-1957
G. O. Ms. No. 2031, Home, dated 7-12-1957	1515	26-12-1957
G. O. Ms. No. 289, Home, dated 12-2-1958	632	13- 3-1958
G. O. Ms. No. 774, Home, dated 17-4-1958	1070	1- 5-1958
G. O. Ms. No. 1957, Home, dated 16-8-1958	2228	4- 9-1958
G. O. Ms. No. 521, Home, dated 3-3-1959	3400	13-10-1960
G. O. Ms. No. 1347, Home, dated 10-6-1959	1559	2- 7-1959
G. O. Ms. No. 2123, Home, dated 17-9-1959	2439	1-10-1959
G. O. Ms. No. 2821, Home, dated 9-12-1959	3325	31-12-1959
G. O. Ms. No. 730, Home, dated 4-4-1960	1181	21- 4-1960
G. O. Ms. No. 1570, Home, dated 21-7-1960	2674	11 -8-1960

Mr. Speaker : Papers laid on the Table.

Notification issued under Section 11 (1) of the Madras Motor Vehicles Taxation Act, 1931.

Sri B. V. Gurumurthy :—Mr. Speaker, Sir, I beg to lay on the Table under sub-section (2) of Sectin 11 of the Madras Motor Vehicles Taxation Act, 1931 (Madras Act III of 1931) a copy of the notification issued under Section II (I) of the Said Act published at Page 704 of Part I of the Andhra Pradesh Gazette dated the 2nd April 1959.

Mr. Speaker : Paper laid on the Table.

Amendments to the Madras Motor Vehicles Rules, 1940 and the Hyderabad Motor Vehicles Rules, 1956 (G. O. Ms. No. 728, Home (Transport-I) Department dated 12-4-1962).

Sri B. V. Gurumurthy :—Mr. Speaker, sir, I beg to lay on the Table a copy of G. O. Ms. No. 728, Home (Transport-I) Department, dated 12-4-1962, containing amendments to the Madras Motor Vehicles Rules 1940 and the Hyderabad Motor Vehicles Rules 1956 as required under sub-sectin (3) of Section 133 of the Motor Vehicles Act, 1939.

Mr. Speaker : Paper laid on the Table.

Presentation of the Annual Financial Statement (Budget) for the year 1962-63.

Mr. Speaker': Now, I call upon Sri K. Brahmananda Reddy, to Present the annual Budget for the year 1962-63.

ఆర్థిక మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) :—అధ్యక్షా, 1962-63 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్టును సమర్పిస్తున్నాను.

1962 మార్చి నెలలో ఈ సభకు తాత్కాలిక బడ్జెట్ ఒక దాన్ని నివేదించటం జరిగింది. పూర్తి బడ్జెట్టును శాసనసభ ఆమోదించేదాకా, పరిపాలనా వ్యవహారాలను నిర్వహించేందుకై ప్రభుత్వానికి 68.45 కోట్ల రూపాయల మొత్తాన్ని అనుమతించ వలసిందిగా అప్పట్లో యీసభను కోరటమైంది. ఇప్పుడు నేను సమర్పిస్తున్న బడ్జెట్టు. 1962-63 పూర్తి సంవత్సరానికి చెందిన వసూళ్ళకు, ఖర్చుకు సంబంధించి వుంటుంది. కాగా, క్రితంసారి అనుమతింపబడిన మొత్తానికి సంబంధించిన వ్యవహారాలకు కూడా ఈ బడ్జెట్టు వర్తిస్తుంది.

దేశంలోని, ముఖ్యంగా రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొనే, ఈసారి బడ్జెట్టును తయారుచేశాం. అలాగే మూడవ పంచవర్ష ప్రణాళికలో రూపొందించుకున్న మన ఆశయాలను, బాధ్యతలను కూడా దృష్టిలోకి తీసుకున్నాం.

ఆర్థిక పరిస్థితికి సంబంధించినంతవరకు, నేను విడిగా ఒక నివేదికను అందిస్తున్నాను. అందులో ఆర్థిక విషయాలకు సంబంధించిన ఖోగట్టా, 1961లో రాష్ట్రంలోని ఆర్థికరీతులను సూచించే విషయాలకు, అనగా వ్యవసాయ ఉత్పత్తి, ధరలు, పరిశ్రమల ఉత్పత్తి, ఉద్యోగ వసతులు వగైరా విషయాలకు సంబంధించిన సమీక్షలు ఉన్నాయి. వ్యవసాయ రంగంలో కొంత వెనుకపడిందిగాని, మొత్తం మీద ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నట్లు ఆ నివేదికవల్ల తెలుసుకోవచ్చు.

మరి వ్యవసాయరంగంలో వెనుకంజకు కారణం—రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు ప్రతి కూలంగా ఉండటమే. ఇంచుమించు ముఖ్యమైన పైరులన్నిటి విషయంలోనూ ఉత్పత్తి కొంత తగ్గింది. సాగు విస్తీర్ణము తగ్గింది. కాని చాలా పరిశ్రమల ఉత్పత్తి అధికము అయింది. ముఖ్యమైన పంటల సాలుసరి, టోకుల ధరలు నిలకడగా లేవు. పెరుగుతూనే వున్నాయ్. తగ్గుతూనూ వున్నాయ్. 1961 లో కార్మిక పరిస్థితి 1960 లో కన్న ఏమంత మెరుగ్గాలేదు. జరిగిన సమ్మెలు సంఖ్యా దృష్ట్యా తక్కువే అయినా, పాల్గొన్న కార్మికుల సంఖ్య ఎక్కువే. అలాగే సమ్మెల జరిగిన కాలమూ ఎక్కువే. కాని ఒక్కవిషయం—ఉద్యోగాల అవకాశాల విషయంలో మాత్రం చెప్పుకోదగ్గ అభివృద్ధి జరిగింది. నికరంగా కూడా అదనపు ఉద్యోగాలు లభించినవి.

ప్రణాళిక అభివృద్ధి

మన రాష్ట్రపు రెండవ పంచవర్ష ప్రణాళిక ఖర్చు రూ. 175 కోట్లు ఉండాలని సంకల్పించుకున్నాం. కాని నికరంగా జరిగిన ఖర్చు రూ. 189 కోట్లు. రెండవ ప్రణాళిక కాలంలో మన పన్నుల విధింపు సంతృప్తికరంగావుంది. మరి మనం ప్రకటించిన ఋణాల విషయంలో ప్రజలు చూపుతున్న శ్రద్ధాసక్తులు ప్రోత్సాహకరంగా ఉంటున్నాయ్. ప్రభుత్వానికి ఋణాలివ్వటంలో ఉత్సాహం చూపుతూనే ఉన్నారు. రెండవ ప్రణాళిక యొక్క ప్రధానలక్ష్యాలను అన్నిటిని సాధించు కొనగలిగాం. వ్యవసాయోత్పత్తి, పరిశ్రమల ఉత్పత్తి పెరిగినాయ్. బస్తీల ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉద్యోగావకాశాలు, పనిపాటలూ పెరిగినై. చదువుకొన్నవారికి ఉద్యోగాలు లభించినై. పరిశ్రమల్లోనూ కార్మికుల సంఖ్య పెరిగింది. మొదటి రెండు ప్రణాళికల అనుభవంబట్టి, మూడవ ప్రణాళికను మరింత పెద్దదిగా రూపొందించుకున్నాం. మన మూడవ ప్రణాళిక మొత్తం వినియోగం రూ. 305 కోట్లు. వివరాలు :—

పద్దు		రెండవ ప్రణాళిక (రూ. కోట్లు)	మూడవ ప్రణాళిక (రూ. కోట్లు)
1. వ్యవసాయ కార్యక్రమాలు	...	37.37	73.08
2. నీటిపారుదల ...	...	57.43	76.23
3. విద్యుచ్ఛక్తి ...	...	38.53	64.94
4. పరిశ్రమలు ...	...	10.15	19.43
5. రవాణా ...	...	9.52	11.56
6. సాంఘిక సౌకర్యాలు	...	33 05	55.51
7. అవీ, ఇవీ ...	...	2.54	4.25
	మొత్తం	188.59	305.00

రూ. 305 కోట్ల మొత్తంలో దాదాపు రూ. 130 కోట్లు రెండవ ప్రణాళిక కాలంలో ప్రారంభించిన పథకాలను పూర్తిచేయటానికి కావలసివస్తుంది. మిగతా మొత్తం కొత్త ప్రాజెక్టులకు, కొత్త పథకాలకు ఉపకరిస్తుంది.

రాష్ట్రాల విభాగంలో జాతీయ ప్రణాళికకు అనుసరించిన సూత్రాలనే మనమూ వివిధశాఖలకు కేటాయింపులు చేయటంలో పాటించాం. అగ్ర తాంబూలం వ్యవసాయానికి, నీటిపారుదలకు వెళ్ళటం సహజం. తర్వాత విద్యుచ్ఛక్తి.

ఆర్థిక వసతులు :—మూడవ ప్రణాళికకు కావలసిన ఆర్థిక వసతుల గురించి —కేంద్ర ప్రభుత్వం సహాయం ఋణాలు, గ్రాంట్ల రూపంలో సుమారు రూ. 200 కోట్లు ఉండవచ్చు. ఇకపోతే, కొరదలా మొత్తాన్ని, అనగా రూ. 105 కోట్లను రాష్ట్రప్రభుత్వం కొత్త పన్నుల ద్వారానూ, అప్పుల ద్వారానూ, ఋణాల వసూళ్ళు, వగైరాలద్వారానూ సమకూర్చుకోవాలి.

1961–62 సంవత్సరానికి, అనగా మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరానికి ప్రణాళికా వినియోగం రూ. 48 కోట్లు ఉండాలని నిర్ణయించాం. కాని, దీనిని రూ. 48.54 కోట్లకు పెంచడం జరిగింది. ఇంకా అదనంగా, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘపు సిఫార్సును అనుసరించి, తెలంగాణా ప్రాంతానికిగాను కొన్ని ప్రత్యేక అభివృద్ధి పథకాలకై రూ. 3.00 కోట్ల మొత్తాన్ని కేటాయించాం. కాని ప్రణాళికా సమితి ఇచ్చిన సలహాబట్టి, మనకు లభించగల వసతులబట్టి ఈ పథకాలనుకూడా రూ. 48.54 కోట్ల పరిమితికి లోబడి మొత్తం ప్రణాళికలోనే జతచేర్చాలని నిశ్చయింటం జరిగింది. ఆ ప్రకారం ప్రణాళిక సవరించబడింది. రూ. 26.77 కోట్లు ఆంధ్ర ప్రాంతానికి, మిగతా రూ. 21.77 కోట్లు తెలంగాణా ప్రాంతానికి కేటాయించబడినై.

1962–63 వార్షిక ప్రణాళిక మొత్తం వినియోగం రూ. 49.97 కోట్లు. ఇందులో రివిన్యూ పద్దుకింద రూ. 16.00 కోట్లు; మిగతా రూ. 33.97 కోట్లు ఋణాలు, అడ్వాన్సులతోసహా పెట్టుబడి కాతాకు వర్తించునై. ఆయా ముఖ్య పద్దులకింద కేటాయింపు వివరాలు :—

పద్దు		1961–62 (రూ. కోట్లు)	1962–63 (రూ. కోట్లు)
1. వ్యవసాయ కార్యక్రమాలు	...	10.25	12.37
2. నీటిపారుదల, విద్యుచ్ఛక్తి	...	24.04	21.45
3. పరిశ్రమలు ...	...	3.00	4.79
4. రోడ్లు, రోడ్డురవాణా...	...	3.12	2.76
5. సాంఘిక సౌకర్యాలు...	...	7.79	8.09
6. అవీ, ఇవీ	...	0.34	0.51
	మొత్తం	48.54	49.97

ఇదికాక, అదనంగా రూ. 3.33 కోట్లను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే పథకాలపై ఖర్చుచేయటం జరుగుతుంది. వివరాలు :

		(రూ. కోట్లు)
వ్యవసాయ కార్యక్రమాలు	..	2.07
నీటిపారుదల	..	0.02
పరిశ్రమలు	..	0.22
రోడ్లు, రోడ్లురవాణా	..	0.07
సాంఘిక సౌకర్యాలు	..	0.91
అవీ, ఇవీ	..	0.04
	మొత్తం	3.33

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళికకుగాను ఋణాలు, గ్రాంట్ల రూపంలో రూ. 33 కోట్లను ఇవ్వటానికి మాటయిచ్చింది. మరి ఈ మొత్తం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే పథకాల రూ. 3.27 కోట్ల మొత్తానికి అదనంగా ఉంటుంది. (మిగతా రూ. 6 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవాలి.) ఇక మనం పన్నులు, అప్పులు వగైరాలద్వారా రూ. 17 కోట్లను సంపాదించుకోవాలి.

ప్రణాళిక పురోగమనం

గౌరవసభ్యులకు అందజేసిన బడ్జెట్ పత్రాల్లో మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో, అంటే 1961-62లో వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిని సూచించే పత్రం ఒకటి వుంది. అభివృద్ధికి సంబంధించిన ముఖ్యవిషయాలను మాత్రం ప్రస్తావిస్తాను.

వ్యవసాయం:—తెగుళ్లు, జబ్బుల నివారణ పథకం 28.92 లక్షల ఎకరాల్లో అమలు జరుపబడింది. 700 చేతి స్ప్రేయర్లు, డస్టర్లు, 1.56 లక్షల మొలకలు పంపకం చేయబడినై. గ్రామీణ కంపోస్టు 100.43 లక్షల టన్నులు ఉత్పత్తిచేయాలనుకున్నాము. 94.98 లక్షల టన్నులు తయారయినై. భూసార సంరక్షణ పథకం 27,149 ఎకరాల ప్రాంతానికి విస్తరించబడింది 52,000 ఎకరాల ప్రాంతంలో కమతాల ఏకీకరణ విధానం అవలంబించబడింది. కొత్త బావుల విరాళ పథకంకింద 5,995 బావుల తవ్వకానికి ఋణాలు మంజూరు చేయబడినై.

పశుపోషణ:—10 స్థానిక పశువైద్య డిస్పెన్సరీలను, 17 గ్రామీణ పశువైద్య డిస్పెన్సరీలను ప్రారంభించటంతోపాటు, రైతులకు శిక్షణనిచ్చేందుకుగాను 6 శిక్షణ కేంద్రాలను, 3 పశుపోషణ-పాడి క్షేత్రాలను కూడా ఏర్పాటు చేయటం జరిగింది. హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాల సమగ్ర పాలసప్లై పథకం బాగా ముందుకు సాగింది.

అడవులు:—జంతు ప్రదర్శన ఉద్యానవనాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేసే విషయంలో పని చురుగ్గా సాగింది. అటవీశాఖ వారు గత సంవత్సరం 52 మైళ్ళ అటవీరోడ్లను వేశారు. టేకు, సరకు, నిప్పుపెట్టెకు వాడే జాజిచెట్లు, యూకలిప్టస్, రక్తచందనం చెట్లను 4,983 ఎకరాల ప్రాంతంలో వేయాలనుకున్నారు. 5,088 ఎకరాల్లో వేయగలిగారు.

మత్స్యశాఖ:—మత్స్యశాఖ ఉద్యోగులకు, మత్స్య పరిశ్రమ దారులకు శిక్షణ ఇవ్వటం జరిగింది. 30 మర పడవల నిర్మాణం పూర్తి అయింది. విస్తృత ఆహారపుష్టి పథకం ఎనిమిది అభివృద్ధి మండలాల్లో ప్రారంభించబడింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహించేందుకై, 26.88 లక్షల చిరు చేపలను, 7.11 లక్షల "ఫ్రై" రకం చేపలు, 14.23 లక్షల చేప గుడ్లను పంపకం చేయటం జరిగింది.

సహకారం:—762 కొత్త గ్రామీణ సహకార సంఘాలు ప్రారంభించబడినై. సహకార సంఘాల సంఖ్య 15,676కు పెరిగింది. 17.75 లక్షల మంది సభ్యులు ఉన్నారు. తక్కువ గడువు అప్పులకింద, మధ్యరకం అప్పులకింద సభ్యులకు రూ. 20.33 కోట్ల దాకా పరపతి లభించింది.

సమాజ వికాసం :—గ్రామసీమ పునర్నిర్మాణానికి పూనుకొన్న సమాజ వికాస ఉద్యమం 24,417 గ్రామాల వరకూ, 83,4.5 చదరపు మైళ్ల ప్రాంతానికి వ్యాపించింది. 237 లక్షల మంది ప్రజలు ఈ సమాజ వికాస ఉద్యమపు ప్రయోజనాలను పొందుతున్నారు. అభివృద్ధి మండలాలు మొత్తం 378 పని చేస్తున్నాయి.

(1) ఒకటవ దశ మండలాలు ...	213
(2) రెండవ దశ మండలాలు ...	109
(3) బహుళార్థ సాధక మండలాలు ...	4
(4) విస్తరణ - పూర్వపు మండలాలు ...	52

నీటి పారుదల .—నాగార్జునసాగర్ ప్రాజెక్టుపని చురుగ్గా సాగుతోంది. గత సంవత్సరపు నికరఖర్చు సుమారు రూ. 10 కోట్లు. మొదట్లోచేసిన కేటాయింపు రూ. 9 కోట్లు. మిగతా అభివృద్ధి పద్దులకింద జరిగిన పొదుపు మూలంగా ఈ అదనపు కోటి రూపాయలు లభించినై, పెద్దరకం, చిన్నరకం నీటిపారుదల ప్రాజెక్టులకింద జరిగిన అభివృద్ధికూడా సంతృప్తికరంగానే వుందని తెలుస్తోంది.

విద్యుచ్ఛక్తి :—సకాలంలో విదేశీమారకం ద్రవ్యం లభించక పోవటం వలన, కేంద్ర జల విద్యుత్తు సంఘం ఇవ్వవలసిన సాంకేతిక అనుమతిలో ఆలస్యాలు జరగటంవలన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పథకాలు ముందడుగు వేయలేక పోయినై. విద్యుచ్ఛక్తి అభివృద్ధి ప్రణాళిక కింద 7 పథకాలు పూర్తి అవుతై. వీటిలో నాలుగు పాతవి. మూడు కొత్తవి. స్థాపితమైన ఉత్పాదనశక్తిలో సుమారు 460 మెగావాట్ల అభివృద్ధివుంటుంది. నాలుగు పాత పథకాలకు చెందిన

తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ పథకం, తుంగభద్ర - నెల్లూరు హైడ్రో థర్మల్ పథకం 1963 లోగాని, 1964 లోగాని వినియోగంలోకి రావచ్చు. కాని ఎగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి పథకం విషయంలో ఏమంత అభివృద్ధి జరుగ లేదు. అందుకు ప్రధాన కారణం—ఒరిస్సా ప్రభుత్వపు అభ్యంతరాలు. కాని యీ అవరోధాలు వచ్చే కొన్ని మాసాలలో తొలగి పోగలవని అనుకుంటున్నాం. కేంద్ర జల విద్యుత్తు సంఘం సాంకేతిక అనుమతి ఇవ్వటం విషయంలోనూ దిగుమతి లైసెన్సు విషయంలోనూ జరిగిన జాప్యంవలన తెలంగాణా జల విద్యుత్తు పథకం పనికూడా చురుగ్గా సాగటంలేదు. ఇక మూడు కొత్త పథకాల గురించి—గుల్హాటీసంఘపు నివేదిక తెలిసేదాగా శ్రీశైలం జల విద్యుత్ పథకపు పని ఆగవలసివచ్చింది. రామగుండం థర్మల్ విస్తరణ పథకం 1965 కు, కొత్తగూడెం థర్మల్ పథకం 1966 కు పూర్తిఅయి వినియోగంలోకి రావచ్చు

యీ పరిస్థితులలో మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో విద్యుత్తు ప్రసారం, పంపకం, గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ పథకం, తెలంగాణా జల విద్యుత్తుపథకం—వీటికి మాత్రమే పూనుకొనటానికి వీలైంది—తుంగభద్ర జల విదుచ్ఛక్తిపథకపు రెండవదశకు, శ్రీశైలం జల విద్యుచ్ఛక్తిపథకానికి, కొత్తగూడెం థర్మల్ పథకానికి చెందిన ప్రాథమిక కార్యక్రమాలకు కూడా పూనుకొనటం జరిగింది. ఎగువ సీలేరు నాగార్జునాసాగర్ 220 కె. వి. లైన్ల పరిశీలక సర్వేపని పూర్తిఅయింది. హంపీ - గూటి - కడప 132 కె. వి. లైన్ల నిర్మాణానికి ఆర్డర్లను పంపటం జరిగింది. రామగుండం విద్యుత్ కేంద్రానికిగాను అదనపు బాయిలర్ల కోసంకూడా ఆర్డర్లు పంపబడినవి. 198 మైళ్ల పొడుగు తాడేపల్లి - హైదరాబాదు లైన్ పరిశీలన పూర్తయింది; నిర్మాణపు పనికూడా ప్రారంభించిబడింది. 60 మైళ్ల పొడుగు హైదరాబాదు - సిద్దిపేట 66 కె. వి. లైన్ నిర్మాణపు పనికూడా చురుగ్గా సాగుతోంది. గత సంవత్సరం, ఆంధ్రలో 395 గ్రామాలకు, తెలంగాణాలో 306 గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభించింది.

విద్యుచ్ఛక్తి కొరతమూలంగా, భారీపరిశ్రమలను రద్దీ వేళల్లో తమ వినియోగాన్ని తగ్గించుకోవలసిందిగా కోరటమైంది. విద్యుచ్ఛక్తి బోర్డు కొత్త పరిశ్రమలకు, వ్యవసాయ దారులకు, యితర వినియోగదారులకు కావలసినంత విద్యుచ్ఛక్తిని సప్లైచేయగలిగిన స్థితిలోలేదు. ఈ చిక్కు పరిస్థితినితొలగించ టానికై, కేంద్ర ప్రభుత్వాన్ని విదేశమారక ద్రవ్యాన్ని, దిగుమతి లైసెన్సు వగైరాలను త్వరగా మంజూరుచేయవలసిందిగా కోరటమైంది. ఎందుకంటే పథకాలేమో మంజూరైనై. ఈ సౌకర్యాలు లభిస్తే, వాటిని అమలు జరపటానికి ఆలస్యం అవదు. ప్రణాళికా పథకాలకు అదనంగా కొత్తగూడెం, రామగుండ ములవద్ద అదనపు థర్మల్ కేంద్రాలను ఏర్పాటు చేయటానికి అనుమతించ వలసిందని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరటమైంది. అయితే ఇవన్నీ కొద్ది సంవత్సరాలలో జరిగే కార్యక్రమాలు. యీ లోగా తక్షణ పరిస్థితిని పరిష్కరించే టందుకై ఈ కిందిచర్యలు తీసుకోబడినవి :—

(అ) తెలంగాణా ప్రాంతంలో వినియోగానికి పరిమిత విధానాన్ని ప్రవేశపెట్టటం జరిగింది.

(ఆ) అందుబాటులో ఉన్న డీసెల్ సెట్లనన్నిటిని వినియోగించటం, విశాఖపట్నం, విజయవాడల్లోని కేంద్రాలను వాటి గరిష్టస్థాయిలో పనిచేయించి, విద్యుత్తు ఉత్పత్తిని ప్రసార విధానంలో పంపిణీ చేయటం.

(ఇ) ఉత్పాదనా కేంద్రానికి మధ్యమధ్య చేసే ఓవర్ హాల్‌ను వాయిదా వేసి, ప్రతి ఉత్పాదన సెట్టును గరిష్ఠస్థాయిలో పని చేయించటం.

(ఈ) హైడ్రో స్టేషన్‌లలో ఉత్పత్తి తక్కువగా వుండే కాలంలో అందుబాటులో ఉండేట్టుగా బాయిలర్లన్నిటి వార్షిక పరిశీలన, ఓవర్ హాలును వాయిదా వేయటం.

(ఉ) సాధ్యమైన సందర్భాల్లో పరిశ్రమల వినియోగాన్ని నిర్దిష్ట స్థాయిలో పరిమితం చేయటం.

(ఊ) మద్రాసు ప్రభుత్వంతో ఈ క్రింది ఏర్పాట్లు చేయబడినై ·

(1) చిత్తూరునుంచి మద్రాసుకు మనరాష్ట్రం సమకూర్చే సప్లైను 10—6—62 నుంచి నిలిపివేయటం.

(2) మన రాష్ట్రానికి మద్రాసు రాష్ట్రం 2,000 కిలో వాట్లను సప్లైచేయటం.

(ఋ) కొద్దికాలంలో నిర్మించటానికి వీలైన రెండు 11 మెగావాట్ల గ్యాస్ టర్బో ఉత్పాదక యంత్రాలను కొనటానికై కావలసిన విదేశీ మారకద్రవ్యాన్ని మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరటమైంది. ఈ కోరికను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

పరిశ్రమలు :—పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్, మైనింగ్ కార్పొరేషన్ చురుగ్గా పనిచేస్తున్నాయ్. జరిగిన పని గురించి సంగ్రహంగా చెపుతాను. ఆంధ్ర పేపర్ మిల్స్ విస్తరణ కార్యక్రమం అనుకొన్నట్లు జరుగకపోవటానికి కారణం విదేశీ మారకం లభించడంలోను, కొత్త ఫ్యాక్టరీకి ప్లానులు వగైరా తయారు చేయటంలోనూ జరిగిన జాప్యం. సుమారు ఒక కోటి రూపాయల విలువగల యంత్రాలలో కొన్ని గత సంవత్సరము, కొన్ని యీ సంవత్సరము వచ్చినై. మిగతావి ఈ ఆర్థిక సంవత్సరంలో రావచ్చు. వచ్చేపడాది సగభాగం గడిచేప్పటికైనా ఉత్పత్తి ఆరంభమయ్యేందుకు వీలుగా కట్టడాల నిర్మాణాన్ని, యంత్రాల స్థాపనను త్వరగా కొనసాగించటానికై ప్రత్యేక శ్రద్ధ చూపబడుతోంది. కాగా ఇప్పుడు ఒక ప్రభుత్వశాఖ వ్యవహారంగా ఉంటున్న ఆంధ్ర పేపర్ మిల్స్‌ను జాయింట్ స్టాక్ కంపెనీగా మార్చాలని నిర్ణయించటం జరిగింది. అధికార్లు, అనధికార్లు డైరెక్టర్లుగా వుంటారు. మైనారిటీ పద్ధతిమీద కొత్త కంపెనీలో ప్రైవేటు వ్యక్తులుకూడా పాల్గొనేందుకు ఈ పథకంలో వీలు ఉంటుంది.

చిన్న పరిశ్రమల రంగంలోకూడా చెప్పుకోదగ్గ అభివృద్ధి జరిగింది. కడప పారిశ్రామిక ఎస్టేట్‌లో 16 ఫాక్టరీ కట్టడాల నిర్మాణం పూర్తిఅయింది. అలాగే

సనత్‌నగర్, చంగూలాల్ బారాదరిలలో కూడా ఒక్కొక్కచోట 18 ఫ్యాక్టరీ కట్టడాలు పూర్తి అయినై. చిన్న పరిశ్రమల అభివృద్ధికిగాను ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. దీనికి వాటా ధనం కింద రూ. 20 లక్షలను, ఋణం కింద రూ. 35 లక్షలను ప్రభుత్వం సమకూర్చింది.

చేనేత పరిశ్రమ అభివృద్ధి రంగంలో, కొత్తగా 620 మంది సభ్యులు చేరారు. కొత్తమగ్గాల సంఖ్య 1,552. రెండు అంతరాష్ట్రీయ విక్రయ మందిరాలు ఏర్పాటు చేయబడినై. 535 ఇళ్ళు నిర్మింపబడినై. 10 కార్డింగ్ యంత్రాలు, వగైరా సప్లైచేయబడినై. ముదరా కింద రూ. 33 లక్షలు పంపిణీ చేయబడినై.

కొన్ని సందర్భాల్లో మొదట్లో ఏవో చిక్కులువచ్చినా, సహకార పంచదార ఫ్యాక్టరీల విషయంలోకూడా అభివృద్ధి జరిగింది. ఈ ఫ్యాక్టరీల వాటా ధనం క్రింద ప్రభుత్వం మరొక రూ. 15 లక్షలను సమకూర్చింది.

విద్య :— విద్యారంగంలో సాధించిన కొన్ని ముఖ్యవిషయాలు.

1. నిర్బంధ ప్రాథమికవిద్యను ప్రవేశపెట్టటం.
2. చాలా ప్రాథమిక పాఠశాలలను, సెకండరీ పాఠశాలలను ఏర్పాటు చేయటం, పై స్థాయికి మార్చటం.
3. కొత్తగా ఇంచుమించు 5,000 మంది ఉపాధ్యాయులను నియమించటం.
4. బడిపిల్లలకు మధ్యాహ్న భోజనపు ఏర్పాటు.

మధ్యాహ్న భోజనం రెండు ప్రత్యేక పథకాలక్రింద ఏర్పాటు చేయబడుతోంది. ఒక పథకం—"యూనిసెఫ్ పాలపంపిణీ పథకం". ఈ పథకం రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో అమలుజరుగుతోంది. సుమారు 1,52,000 మంది పిల్లలకు ఇది ఉపయోగపడుతోంది. రెండవ పథకం—"కేర్" అని పిలువబడే సంస్థతో కలిసి నిర్వహిస్తున్న పథకం. తెలంగాణాలో సుమారు 1,50,000 మంది పిల్లలకు, ఆంధ్ర సర్కారు జిల్లాలోని 60 పంచాయతీ సమితుల ప్రాంతంలోని 50,000 మంది పిల్లలకు ఈ పథకం ఉపయోగపడుతుంది.

ఇక విశ్వవిద్యాలయ రంగం గురించి—ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఒక టాగూర్ పీఠం ఏర్పాటు చేయబడింది. చిత్తూరులో ప్రభుత్వపు ఆర్ట్సు మరియు సైన్సు కళాశాల ప్రారంభించబడింది. ప్రభుత్వ కళాశాలల్లోనూ, ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న కళాశాలల్లోనూ పనిచేస్తున్న అధ్యాపకులందరికీ విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ నిర్దేశించిన ప్రకారం జీతాలు ఇవ్వబడుతున్నాయ్.

సాంకేతిక విద్య—రెండవ ప్రణాళిక కింద జరిగిన అభివృద్ధిని స్థిరపరచటం మూడవ ప్రణాళిక లక్ష్యం. హైదరాబాద్, కాకినాడల్లో బాలికలకై రెండు పాలిటెక్నిక్కులను, శ్రీకాకుళంలో ఒక పాలిటెక్నిక్కును ఏర్పాటు చేయటం జరిగింది.

కోరుకొండలో ఒక సైనిక పాఠశాల ప్రారంభించబడింది.

ఆరోగ్యం :— ఆసుపత్రుల్లో ఎక్కువ వసతిని కల్పించి, సౌకర్యాలను అభివృద్ధి పరచాలనే కార్యక్రమం కొనసాగించబడింది. ఒక అంటురోగాల ఆసుపత్రి 24 మంచాలతో ప్రారంభించబడింది. వరంగల్, యమ్. జి. యమ్. ఆసుపత్రి మంచాల సంఖ్య 80 నుంచి 150 దాకా పెంచబడింది. సికిందరాబాదులోని గాంధీ ఆసుపత్రి మంచాల సంఖ్య 400 నుంచి 450 కు పెంచబడింది. జిల్లా కేంద్ర ఆసుపత్రుల మంచాల సంఖ్యకూడా 1,128 నుంచి 1,476 కు పెంచబడింది. అలాగే తాలూకా కేంద్ర ఆసుపత్రుల మంచాలసంఖ్య 276 నుంచి 509 కు పెంచబడింది. 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 దంతవైద్య కేంద్రాలు, 9 కుటుంబ నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయబడినై. 3 కుష్ఠు ఉపకేంద్రాలుకూడా ఏర్పాటు చేయబడినై. జాతీయ మలేరియా నిర్మూలన పథకం కింద 16 హైపోయూనిట్లు, 4 హైపర్ యూనిట్లు ఆంధ్రలోనూ, 8.5 హైపోయూనిట్లు, 3 హైపర్ యూనిట్లు తెలంగాణాలోనూ కొనసాగించబడినై. గ్రామీణ కుటుంబనియంత్రణ కేంద్రాలు 54 కు 34 ప్రారంభించబడినై. అయిదు ఆయుర్వేద డిస్పెన్సరీలు ప్రారంభించబడినై—ఆంధ్రలో 2; తెలంగాణాలో 3. ఒక్కొక్క ప్రాంతంలో రెండేసి చొప్పున ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో మొత్తం నాలుగు యునానీ డిస్పెన్సరీలు ఏర్పాటు చేయబడినై. ఇక హోమ్యోపతి, ప్రకృతి వైద్యం, ఆయుర్వేదం, యునానీ విధానాలకు చెందిన వివిధ సంస్థలకు అడ్ హాక్ గ్రాంట్లు మంజూరు చేయబడినై. హైదరాబాదులోని నిజామియా ఆసుపత్రిలోని ప్రసూతి వార్డులో అదనంగా 20 మంచాలు ఏర్పాటు చేయబడినై. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలోనూ, నిజామియా తిబ్బి కళాశాలలోనూ ఆయుర్వేదంలోనూ, యునానీలోనూ, ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులు ప్రారంభించబడినై.

గృహ వసతి :— సహకార రంగంలోని తక్కువ ఆదాయవర్గపు గృహ నిర్మాణ పథకం క్రింద 312 ఇళ్ళ నిర్మాణం పూర్తి అయింది. 787 ఇళ్ళు నిర్మాణంలో ఉన్నయ్. గృహనిర్మాణ సంస్థ, హౌసింగ్ బోర్డుకూడా హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాల్లో తక్కువ ఆదాయవర్గ గృహనిర్మాణ పథకాన్ని, మురికిపేటల నిర్మూలన పథకాన్ని అమలుజరిపింది. మొదటి పథకం క్రింద 267 ఇళ్ళు నిర్మాణంలో ఉన్నయ్. మురికిపేటల నిర్మూలన పథకంక్రింద 38 ఒక గది భాగాలు నిర్మించబడినై. ప్రభుత్వ రంగంలో తక్కువ ఆదాయవర్గ గృహ నిర్మాణ పథకం క్రింద 68 ఇళ్ళ నిర్మాణానికి అప్పులు ఇవ్వబడినై.

కార్మిక సంక్షేమం :— కార్మిక సంక్షేమ పథకాల క్రింద, బొంబాయి తాతా సాంఘిక సేవా సంస్థల్లో సామాజిక సంక్షేమ కేంద్ర నిర్వాహకులుగా శిక్షణ పొందేందుకై ముగ్గురు సంక్షేమ నిర్వాహకులను పంపించటం జరిగింది. పారిశ్రామిక భద్రత, ఉత్పత్తి కేంద్ర భవన నిర్మాణం పూర్తి అయింది. ఆరు ఉద్యోగ విషయ సమాచార కేంద్రాలు ప్రారంభించబడినై— ఆంధ్రలో 4; తెలంగాణాలో 2. ఇవికాక ఏర్పాటు చేయబడిన సంస్థలు— ఒక విశ్వ విద్యాలయ ఉద్యోగ కేంద్రం; 5 వృత్తి సలహా కేంద్రాలు; ఏడు ఉద్యోగ సమాచార,

సహాయక కేంద్రాలు. వివిధ పారిశ్రామిక శిక్షణ కేంద్రాల్లో 450 మంది అదనపు విద్యార్థులకు ప్రవేశం ఇవ్వటం జరిగింది. ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం క్రింద 4 డిస్పెన్సరీలు ఏర్పాటు చేయబడినై. రెండు డిస్పెన్సరీలను పై స్థాయికి అభివృద్ధి చేయటం జరిగింది. ఆరు అంబ్యులెన్సు కారులు కొనబడినై.

నీటి సప్లై :— బస్తీ ప్రాంతాల్లో పరిశుభ్రమైన మంచినీటిని సప్లై చేసేందుకు, మురుగు పారుదలకు రూ. 110.84 లక్షల ఖర్చు అయింది. హైదరాబాదు, విశాఖపట్నం నగరాల్లో నీటి సప్లై పరిస్థితిని అభివృద్ధి పరచేందుకై ఉద్దేశింపబడిన రెండు ముఖ్య పథకాలు—ఒకటి మంజీరా మంచినీటి సప్లై పథకం ; రెండవది తాడిపూడి మంచినీటి సప్లై పథకం. ఈ రెండు పథకాలు పై కార్య క్రమానికి చెందినట్టివి.

సాంఘిక సంక్షేమం :— సాంఘిక సక్షేమ కార్యక్రమంలోని ముఖ్యాంశాలు— షెడ్యూల్డుకులాల, షెడ్యూల్డు జాతుల, విముక్త జాతుల, మిగతా వెనుకబడిన వర్గాల విద్యాభివద్ధికి, ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి, తలపెట్టిన పనులు ; కాగా అన్ని వర్గాల వారికి ఉపయోగించే కొన్ని సర్వసామాన్యపు సంక్షేమ కార్యక్రమాలు. షెడ్యూల్డు కులాలవారికి విద్యావసతులు కల్పించే నిమిత్తమై వసతిగృహాలు ఏర్పాటుచేయటం' స్కాలరుషిప్పులను మంజూరుచేయటం, పుస్తకాలకు, పలక, బలపాలకు డబ్బు సహాయం, బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం, మంచినీటి బావుల నిర్మాణం, పారిశుద్ధ్య వసతులు, సామాజిక మందిరాలు, అస్పృశ్యతా నివారణకు చర్యలు వగైరా, షెడ్యూల్డు కులాల సంక్షేమ పథకం క్రిందకు వస్తయ్. పాకీపనిచేసే పద్ధతిని మాన్పించి, అలాంటి అపరిశుభ్రవృత్తుల్లో పనిచేసేవారిస్థితిగతులను అభివృద్ధి పరచేందుకై కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పథకం ఒకటి వుంది.

షెడ్యూల్డు జాతుల జీవనం అదొక విధంగా ఉంటుంది. వారు తమకుతాము ప్రత్యేకంగా ఉంటారు. వారి అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి. విద్య, ఆరోగ్యం, రవాణా, రోడ్లు, వ్యవసాయం వగైరా వివిధ అంశాలకు సంబంధించిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలి. వీటన్నిటికి సంబంధించిన అనేక కార్యక్రమాలు అప్పుడే అమలు జరుగుతున్నయ్. పని చురుగ్గా సాగుతోంది. మైదాన ప్రాంతాల్లోని ఈ జాతులవారి జీవన పరిస్థితులను పరిశీలించేందుకై ప్రభుత్వం ఒక అనధికార సంఘాన్ని నియమించింది. ఆ సంఘ నివేదిక పరిశీలనలో ఉంది.

విముక్త జాతుల సంక్షేమ పథకం కింద, నాగళ్ళు, బండ్లు, ఎద్దులు సప్లైచేయబడుతున్నయ్. మంచినీటి బావులు నిర్మించబడు తున్నయ్. ఇళ్ళు, వాకిళ్ళు ఏర్పాటు చేయబడుతున్నయ్. ప్రత్యేక పాఠశాలలు, స్త్రీ సంక్షేమ కేంద్రాలు నిర్వహించ బడుతున్నయ్. స్కాలరుషిప్పులు, బోర్డింగ్ గ్రాంట్లు వగైరా మంజూరు చేయబడుతున్నయ్. మిగతా వెనుకబడ్డ వర్గాలవారి విషయంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు అమలు జరుపబడుతున్నయ్.

జిల్లా పరిషత్తులకు అప్పగించబడిన సాంఘిక సంక్షేమ కృషిని ప్రభుత్వమే నిర్వహిస్తే బాగుంటుందని కొందరు సూచిస్తున్నారు. ఈ విషయం పరిశీలనలో ఉంది.

మూడవ ఆర్థిక సంఘం

మూడవ ఆర్థిక సంఘపు తీర్పు ఫలితంగా, 1962-63 సంవత్సరపు రెవిన్యూ అంచనాల్లో రూ. 6.5 కోట్ల పెరుగుదల సిద్ధించవచ్చు—1961-62 బడ్జెట్ అంచనాలతో పోలిస్తే, ఇందులో రూ. 50 లక్షలు రోడ్ల నిర్వహణ ప్రమాణాల అభివృద్ధికి కేటాయించబడినై. జీతాల సవరింపు మూలంగా సంక్రమించిన అదనపు బాధ్యత నిమిత్తమై మిగతా మొత్తంలో ఇంచుమించు సగంభాగం ఇదివరకే వినియోగం అయింది. అదనపు ఆదాయంలో ఇక మిగిలే మొత్తం పెరుగుతున్న ఖర్చు, అప్పువ్యవహారాల సర్దుబాటుకు కావాలి. కాబట్టి మూడవ ఆర్థిక సంఘపు తీర్పు ఫలితంగా రాష్ట్రానికి చేకూరే అదనపు ఆదాయం అభివృద్ధి కార్యకలాపాల విస్తరణకు లభించ జాలదని చెప్పవచ్చు.

1960-61 లెక్కలు

1960-61 సంవత్సరపు రెవిన్యూ ఖాతా కింద వసూళ్ళు రెవిన్యూ ఖర్చు వరుసగా రూ. 85.29 కోట్లు; రూ. 84.98 కోట్లు, అంటే రెవిన్యూ మిగులు రూ. 31 లక్షలు. ఇక పెట్టుబడి వినియోగం రూ. 32.10 కోట్లు. మరి ప్రజాఋణంలో రూ. 33.47 కోట్ల పెరుగుదల కన్పించింది. డిపాజిట్లు, అడ్వాన్సులు, మిగతా అప్పుపద్దుల కింద వ్యవహారాల ఫలితంగా నికర వ్యయం రూ. 1.70 కోట్లు.

1961-62 సవరించిన అంచనాలు

రెవిన్యూ వసూళ్ళు :—1961-62 మొదటి అంచనాల ప్రకారం మొత్తం రెవిన్యూ రూ. 85.13 కోట్లు అని భావించ బడింది—సవరించిన అంచనా ప్రకారం రూ. 87.54 కోట్లు. రెవిన్యూ వసూళ్ల కింద రూ. 2.41 కోట్ల పెరుగుదల ప్రధానంగా ఈ పద్దుల కింద జరిగింది—ఆదాయపు పన్నుల్లో రాష్ట్రపువాటా (రూ. 98 లక్షలు); అమ్మకం పన్ను (రూ. 110 లక్షలు); పరిశ్రమలు (రూ. 48 లక్షలు); అడవులు (రూ. 37 లక్షలు); మోటారుబండ్ల పన్ను (రూ. 25 లక్షలు); కేంద్ర ప్రభుత్వపు గ్రాంట్లు (రూ. 197 లక్షలు). అయితే ధర హెచ్చుటతగ్గుట కొరకే అని కొన్ని పద్దుల కింద తరుగుదల ఉంది—భూమి రెవిన్యూ (రూ. 41 లక్షలు); స్టాంపులు (రూ. 159 లక్షలు); అమాంబాపతు పద్దుల కింద (రూ.74 లక్షలు) ఏళ్ళ తరబడి పెరుగుతూ వస్తున్న స్థానిక సంస్థల వాటా బకాయీల సర్దు బాటువలన స్టాంప్స్ రెవిన్యూ కింద తరుగుదల వచ్చింది.

రెవిన్యూ ఖర్చు:— 1961-62 బడ్జెట్ అంచనాల ప్రకారం, మొత్తం రెవిన్యూ ఖర్చు రూ. 87.63 కోట్లు. సవరించిన అంచనా ప్రకారం రూ. 93.31 కోట్లు. అంటే పెరుగుదల రూ. 5.68 కోట్లు. ఖర్చులోని ఈ పెరుగుదలకు కారణమైన ముఖ్యాంశాలు—జీతంతో కరువు భత్యం కలిపివేయటం మూలంగా జరిగిన జీతాల సవరణ; పింఛను నియమాలను ధారాళంగా సడలించటం; తమ నిర్వహణలో ఉన్న పాఠశాలల బడ్జెట్లను సరిపుచ్చటం కోసం జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు గ్రాంట్లను అధికంగా ఇవ్వటం. ప్రతికూల వాతావరణ పరిస్థితులవలన దెబ్బతిన్న ప్రజలకు వివిధ రూపాల్లో తగిన సహాయాన్ని సకాలంలో సమకూర్చటానికై ప్రభుత్వం తగు మొత్తాలను మంజూరు చేసిందికూడా.

రెవిన్యూ లోటు :— 1961-62 సవరించిన అంచనాల ప్రకారం రెవిన్యూ లోటు రూ. 5.77 కోట్లు. మొదటి అంచనాల ప్రకారం రూ. 2.50 కోట్లు.

పెట్టుబడి ఖర్చు :— మొత్తం పెట్టుబడి ఖర్చు రూ. 31.49 కోట్లు.

ప్రజా ఋణం

ఏడాది ఆరంభంలో ఉన్న ప్రజాఋణం రూ. 205.15 కోట్లు. కాగా ప్రభుత్వం ఆ ఏడాదిలో రూ. 10 కోట్ల బహిరంగ ఋణాన్ని ప్రతిపాదించింది. సుమారు ఒక కోటి రూపాయలు అదనంగా వచ్చినై. చిన్న పొదుపు ఉద్యమంలో రాష్ట్ర ప్రభుత్వపు వాటాకింద సుమారు రూ. 1.50 కోట్లు లభించినై. ఇక ప్రణాళికా పథకాలకు, మిగతా అభివృద్ధి కార్యకలాపాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణాలకింద రూ. 42.63 కోట్లు లభించినై. ఆ ఏడాది చెల్లించవలసిన కేంద్ర ప్రభుత్వ ఋణాలకింద, ఇతర ఋణాలకింద రూ. 16.22 కోట్ల మొత్తాన్ని వినియోగించవలసి వచ్చింది. ఆ విధంగా 1962 మార్చి నెలాఖరుకు ప్రజాఋణ భారం రూ. 38.91 కోట్లు పెరిగింది.

డిపాజిట్లు వగైరా

డిపాజిట్లు, ఋణాలు, అడ్వాన్సులు, మిగతా అప్పు పద్దులక్రింద వ్యవహారాల ఫలితంగా నికర ఖర్చు రూ. 10.30 కోట్లు.

రొక్కపు నిలవ

ఆ సంవత్సరం రూ. 1.50 కోట్ల రొక్కపు నిల్వతో ప్రారంభమైంది. రూ. 7.15 కోట్ల తరుగు నిల్వతో ముగుస్తుందని భావించబడింది.

1962-63 బడ్జెట్ అంచనాలు

రెవిన్యూ వసూళ్ళు :— 1962-63 బడ్జెట్ ప్రతిపాదనలవైపు తిరుగుదాం.

1962-63 బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం రెవిన్యూ రూ. 115.47 కోట్లు. సవరించిన అంచనా ప్రకారం రూ. 87.54 కోట్లు. వివరాలు :—

పద్దు	1961-62 సవరించిన అంచనాలు	1962-63 బడ్జెట్ అంచనాలు
	(రూ. కోట్లు)	
1. కేంద్ర ప్రభుత్వపు పన్నుల్లో రాష్ట్రపు వాటా ...	17.00	17.36
2. కేంద్ర ప్రభుత్వపు గ్రాంట్లు (చట్టప్రకారం, అమాంబాపతు)	4.02	9.84
3. ప్రణాళికా పథకాలకు కేంద్ర ప్రభుత్వపు గ్రాంట్లు (కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలతో సహా) ...	8.39	9.94
4. రాష్ట్రరంగంలో పన్నుఆదాయం	39.71	41.89
5. రాష్ట్రరంగంలో ఇతరఆదాయం	18.42	19.41
6. వర్గీకరణలో మార్పులు ...	...	12.03
7. కొత్త పన్నులు ...	...	5.00
మొత్తం	87.54	115.47

మొదటి రెండు అంశాలక్రింది పెరుగుదలకు ప్రధాన కారణం— మూడవ ఆర్థిక సంఘపు తీర్పు. ఇక మూడవ అంశపు అంచనాను ప్రణాళికా పథకాలకు లభించే కేంద్ర సహాయ విధానాన్ని అనుసరించి చేయటం జరిగింది. రాష్ట్రరంగంలోని పన్ను ఆదాయం (రూ. 5 కోట్ల దాకా లభించగల కొత్త పన్నులతో సహా) మూలంగా 1962-63లో రూ. 46.89 కోట్లు రావచ్చు. 1961-62 అంచనాల ప్రకారం రూ. 39.71 కోట్లు. ఈ పెరుగుదలకు దోహదంగావుండే ఇతర ప్రధాన అంశాలు-భూమి రెవిన్యూ; రాష్ట్ర ఎక్సైజు సుంకాలు వగైరా.

వచ్చే ఏడాది జరిగే రూ. 12.03 కోట్ల పెరుగుదలకు కారణం వర్గీకరణంలోని మార్పులు. ఈ మార్పుల్లో చెప్పుకోదగిన విషయం-విద్యుచ్ఛక్తి, నీటి పారుదల పథకాలు లాంటి ప్రభుత్వ వ్యాపార సంస్థల యొక్క. ఏదో కొంత వ్యాపారముచేసే సంస్థలయొక్క నిర్వహణ ఖర్చులను ఖర్చువైపుకు మార్చటం. పూర్వముల్లో నిర్వహణ ఖర్చు స్థూల ఆదాయంలో తగ్గింపుగా చూపబడేది.

రెవిన్యూ ఖర్చు:—రెవిన్యూ కాతాన ఖర్చు బడ్జెటు ప్రకారం రూ. 113.72 కోట్లు వుంటుంది. 1961-62లో జరిగిన ఖర్చు రూ. 93.31 కోట్లు. పద్దుల వివరాలు:-

పద్దు	1961-62 సవరించిన అంచనాలు	1962-63 బడ్జెట్ అంచనాలు
	(రూ. కోట్లు)	
1. వర్గీకరణంలో మార్పులు ...	...	12.03
2. మామూలు ఖర్చు ...	76.83	82.74
3. ప్రణాళిక ఖర్చు:		
(i) రాష్ట్ర ప్రణాళిక ...	15.93	16.00
(ii) కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు ...	1.45	2.95
మొత్తం	93.31	113.72

మామూలు రెవిన్యూ ఖర్చుకింద పెరుగుదల ప్రధానంగా ఇలా సమకూరింది- అప్పుల వ్యవహారం (రూ. 97 లక్షలు); సవరించిన జీతాలవలన (రూ. 240 లక్షలు); గ్రామోద్యోగులకు తాత్కాలిక సహాయం (రూ. 71 లక్షలు); వైద్యం (రూ. 23 లక్షలు); పబ్లిక్ వర్క్సు (రూ. 21 లక్షలు); భూమి రెవిన్యూ (రూ. 36లక్షలు); అత్యవసర (కంటిన్‌జెన్సీ) నిధినుంచి క్రిందటి సంవత్సరం ఇచ్చిన అడ్వాన్సుల తిరిగివసూలు (రూ. 31 లక్షలు) మరియు యితర పద్దులలో పెరుగుదల (రూ. 103 లక్షలు).

ప్రణాళిక ఖర్చులోని మార్పులగురించి విశేషించి చెప్పవలసింది లేదు.

ఈ కింది విషయాలకై 1961-62 బడ్జెట్ అంచనాల్లోకన్న ఎక్కువ గ్రాంట్లు బడ్జెటులో కేటాయించబడినై:—

	(రూ. లక్షలు)
1. రోడ్ల నిర్వహణ	50
2. పంచదార చెరకు ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం	10
3. సెకండరీ, ప్రాథమిక విద్యకింద జిల్లాపరిషత్తులకు, పంచాయతీ సమితులకు గ్రాంట్లు	300

ఈ కింది ప్రత్యేకపు గ్రాంట్లు 1962-63 బడ్జెట్టులో కూడా మళ్లీ చేర్చబడినై :—

(రూ. లక్షలు)

1. పంచాయతీ సమితితులకు అప్పులు ... 9.00
2. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు సహాయక గ్రాంటు ... 10.00
3. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో నిరుద్యోగ నివారణకు ... 10.00
4. టోల్‌టాక్స్ రద్దుఫలితంగా పురపాలక సంఘాలకు నష్టపరిహారం ... 16.00
5. జిల్లాపరిషత్తులకు ఆఫీసు కట్టడాలు ... 16.00
6. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు వగైరాల విద్యార్థులకు మినహాయింపులు ; ఆటలు వగైరాల ప్రత్యేక రుసుముల చెల్లింపు విషయంలో వీరికి పూర్తి మినహాయింపు ఏర్పాటు చేయబడింది. 5.00
7. సాహిత్య, సంగీత నాటక, లలితకళా అకాడమీలకు గ్రాంట్లు 2.25
8 క్రీడా సంఘానికి గ్రాంటు 2.00

షెడ్యూల్డు కులాల, ఇతర వెనుక బడిన వర్గాల సంక్షేమ కార్యకలాపాలకై ప్రణాళిక బడ్జెట్ కింద, ప్రణాళికేతర బడ్జెట్ కింద తగిన గ్రాంట్లు కేటాయించబడినై. వివరాలు :—

		బడ్జెట్ అంచనాలు 1961–62	సవరించిన అంచనాలు 1961–62	బడ్జెట్ అంచనాలు 1962–63
		(రూ.లక్షలు)		
షెడ్యూల్డు కులాలు:—				
ప్రణాళికకు చెందనట్టివి	...	118.88	138.59	140.00
ప్రణాళికకు చెందినట్టివి	...	25.99	38.96	39.05
	మొత్తం	144.87	177.55	179.05

		బడ్జెట్ అంచనాలు 1961–62	సవరించిన అంచనాలు 1961–62	బడ్జెట్ అంచనాలు 1962–63
		(రూ. లక్షలు)		
వెనుకబడిన వర్గాలు :				
ప్రణాళికకు చెందనట్టినవి	...	32.32	39.15	40.23
ప్రణాళికకు చెందినట్టివి	...	2.40	4.80	4.18
	మొత్తం	34.72	43.95	44.41

ప్రణాళిక పద్దులక్రింద, బడ్జెట్ అంచనాలతో సవరించిన అంచనాలను పోలిస్తే కనబడే పెరుగుదలకు కారణం—మిగతా ప్రణాళిక పద్దులకింద ఒకేసారి లభించే పొదుపును ఇటు మళ్లించటం. ఈ ఏడాది కూడా చివరి భాగంలో మిగతా పద్దులకింద జరిగే పొదుపును మళ్లించటంవలన ఈ ఏడాది ప్రణాళిక కేటాయింపుల్లో కూడా పెరుగుదలను సమకూర్చుకోవచ్చు.

జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు బాధ్యతలు, అవసరాలు అధిక మౌతున్నాయి. ఆ నిమిత్తమై వాటికి ఆర్థిక సహాయం చేసేందుకై బడ్జెట్టులో తగిన కేటాయింపులు చేయబడినై. పద్దుల ప్రకారం వివరాలు :—

		(రూ. లక్షలు)
1. "భూమి రివిన్యూ" పద్దుక్రింద గ్రాంట్లు	...	213.23
2. "బండ్లపై పన్ను" పద్దుక్రింద గ్రాంట్లు	...	87.88
3. నీటిపారుదల	...	51.40
4. నిర్వహణ సిబ్బంది వగైరా	...	17.74
5. విద్య	...	969.82
6. వైద్యం, ప్రజారోగ్య వసతులు	...	36.83
7. వ్యవసాయం	...	26.80
8. పశుపోషణ	...	13.97
9. పరిశ్రమలు	...	9.25
10. సాంఘిక సంక్షేమం వగైరా	...	79.51
11. కమ్యూనిటీ ప్రాజెక్టులు	...	78.59
12. పబ్లిక్ వర్క్సు	...	152.63
13. అవీ, ఇవీ	...	45.76
	మొత్తం	1783.41

ప్రణాళికకు చెందని బడ్జెట్‌లో ఈ గ్రాంట్లు కేటాయించ బడినై. మరి విద్యకు, వ్యవసాయానికి, సాంఘిక సౌకర్యాలకు, పబ్లిక్ వర్క్సుకు, కమ్యూనిటీ ప్రాజెక్టులు, వగైరాలకు ప్రణాళికక్రింద ప్రత్యేకమైన కేటాయింపులుకూడా ఉన్నయ్. కాగా, వివిధ అభివృద్ధి కార్యకలాపాలకుగాను జిల్లాపరిషత్తులకు, పంచాయతీ సమితులకు ఋణాలు, అడ్వాన్సులకింద రూ. 13.34 కోట్ల మొత్తం అదనంగా కేటాయించబడింది.

షెడ్యూల్డు కులాలకు, వెనుకబడిన వర్గాలకుచెందిన విద్యార్థులకు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు విద్యార్థుల ఆర్థిక సహాయాన్ని విస్తరించేందుకై ఇటీవల సంవత్సరాల్లో ఎన్నో కార్యక్రమాలు అవలంభించబడినై.

తల్లితండ్రుల ఆదాయం నెలకు రూ. 300 లకు మించకుండావుండి, పి. యు. సి. అందుకు సమానమైన పరీక్షల్లో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులైన బాల బాలికల విషయంలో ఉన్నత విద్యకు కావలసిన డబ్బునుగురించిన బాధ్యతను ప్రభుత్వం పూర్తిగా స్వీకరించాలనే ప్రతిపాదన ఒకటి ఉంది. మంచి ప్రతిభవున్న బాలబాలికల అభివృద్ధికి ఇది ఎంతగానో ఉపకరించి తీరుతుంది.

గ్రామీణ మంచినీటి సప్లై పథకం:—రెండవప్రణాళికలో అమలు జరుపబడిన జాతీయ నీటిసప్లై పథకాన్ని ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం మానేసింది. గ్రామాల్లో మంచినీటి సప్లైకు డబ్బు ఇప్పుడు స్థానిక అభివృద్ధి కార్యక్రమాల పథకంక్రింద కేటాయించ బడుతోంది. ఇందు నిమిత్తమై యీ సంవత్సరము రాష్ట్రానికి రూ. 41 లక్షల గ్రాంటువుంది. ఈ మొత్తం మంచినీటిసప్లై పథకాలకే పూర్తిగా వినియోగింప బడుతుంది. ఇంకా అదనంగా, ఈక్వలైజేషన్ గ్రాంట్‌లోంచి మరొక రూ. 40 లక్షలను సమకూర్చటం జరుగుతుంది. అలాగే సమాజ వికాసపు బడ్జెట్‌నుంచి మరొక రూ. 10 లక్షలు. మంచినీటి వసతులను ఏర్పాటు చేసేందుకై ప్రభుత్వం గ్రామపంచాయతీలకుగా గ్రాంట్లకై రూ. 10 లక్షలను మంజూరు చేసింది కూడా. అంటే 1962–63 లో రూ. 1.01 కోటి ఖర్చు అయ్యే పథకాలు అమలు జరుగుతున్నాయన్నమాట.

చిన్ననీటి వనరులు:—1962–63 వార్షిక ప్రణాళికలో నీటి సాగు బడ్జెట్‌కు రూ. 296.26 లక్షలు కేటాయించబడినై. వివరాలు:—

1.	పి. డబ్ల్యు. డి. పనులు	...	రూ. 190.26 లక్షలు
2.	జిల్లాపరిషత్తులకింద పనులు	...	,, 76.00 ,,
3.	వ్యవసాయశాఖ క్రింద పంపుసెట్లు, వగైరా		,, 30.00 ,,

ఈ కేటాయింపు చాలదనే భావం వుంది. అందుకని అదనంగా ఈ ఏడాది మరొక 50 లక్షలను సమకూర్చాలని ఉంది.

చిన్ననీటి వనరులకని ప్రణాళికలో మొత్తం కేటాయించిన రూ. 18.26 కోట్లను ఏవో కొన్ని సర్దుబాట్లుచేసి ఇంకా ఎనిమిది నుంచి పదికోట్ల రూపాయలతో పెంచటానికై తగుచర్యలు తీసుకొనబడుతున్నవి. ఎందుకంటే చిన్ననీటి

వనరుల కార్యక్రమాలు రాష్ట్రమంతట బాగా వ్యాపించి వున్నయ్. సురక్షితమైన నీటివనరుల సౌకర్యాలులేని ప్రాంతాలకు ఇవి ఎంతైనా ఉపకరించగలవు.

గొట్టపు బావులు :— భూగర్భ జల ప్రవాహాన్ని వినియోగించటానికై 150 నుంచి 250 ఎకరాలదాకా సాగుచేయగల గొట్టపు బావులను ఏర్పాటు చేయ వచ్చునేమోనని పరిశీలించాలని ఉంది—ముఖ్యంగా వర్షాభావంచే దెబ్బతినే ప్రాంతాల్లో.

పంట బావులు :— బావికి రూ. 750 లు చొప్పున పంటబావులకు విరాళాన్ని ఇచ్చేందుకై బడ్జెట్‌లో రూ. 48 లక్షల మొత్తం కేటాయించబడింది. మెట్ట ప్రాంతాల్లో, వర్షాభావపు ప్రాంతాల్లో కుటుంబానికొక పంటబావిని ఏర్పాటు చేసేందుకై ఒక పథకాన్ని రూపొందించాలని ఉద్దేశ్యం. అయితే చిన్నరైతులకు ప్రాముఖ్యం చూపబడుతుంది. ఏ కుటుంబానికికూడా ఒకటికంటె ఎక్కువబావులు ఉండకుండా, తగు శ్రద్ధ చూపబడుతుంది. ప్రస్తుతంగాని, లేక సమీప భవిష్యత్తులో గాని ఎలాంటి నీటి సాగు పథకాలు అమలుజరగని ప్రాంతాల్లోనే ఈ పథకాన్ని ముందు ప్రవేశపెట్టేట్టుకూడా చూడటం జరుగుతుంది.

రివిన్యూ మిగులు :— కొత్తపన్నులవల్ల రాగల రూ. 6 కోట్ల అదనపు ఆదాయాన్ని లెక్కలోకి తీసుకుంటే మొత్తం మిగులు రూ. 1.75 కోట్లు ఉంటుంది. ఇది పెట్టుబడికాతా తరుగును సరిపుచ్చుకోటానికై వినియోగింప బడుతుంది.

పెట్టుబడి వినియోగం :— వచ్చే ఏడాది ప్రణాళిక, ప్రణాళికేతర పథకాలపై పెట్టుబడివ్యయం రూ. 29.81 కోట్లదాకా ఉంటుంది. పెట్టుబడి కార్యక్రమంలోని ముఖ్యాంశాలు తెలుసుకోవాలనే ఆసక్తి గౌరవసభ్యులకు ఉంటుంది. అవి :

నీటిపారుదల : (రూ. లక్షలు)

1.	నాగార్జున సాగర్ ప్రాజెక్టు ...	900.00
2.	కర్నూలు-కడప కాల్వ ...	38.00
3.	తుంగభద్ర ఎగువ కాల్వ ...	110.00
4.	రాజోలిబండ మళ్ళింపు పథకం ...	20.00
5.	కడం ప్రాజెక్టు	40.00
6.	పోచంపాడు ప్రాజెక్టు	11.00
7.	వంశధార ప్రాజెక్టు	10.00
8.	కిన్నెరసాని ప్రాజెక్టు	55.00
9.	తొర్రిగడ్డ పంపింగ్ పథకం ...	12.00

విద్యుచ్ఛక్తి : (రూ. లక్షలు)

10. ఎగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి పథకం	...	79.83
11. శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి పథకం	...	10.00
12. తెలంగాణా హైడ్రో థర్మల్ పథకం	...	70.00
13. కొత్తగూడెం థర్మల్ పథకం	...	25.00
పరిశ్రమలు :		
14. ఆంధ్ర పేపర్ మిల్సు	...	119.62
15. ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్	...	80.50
16. ఆంధ్ర ప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్	...	10.00
అమాంబాపతు :		
17. రోడ్డురవాణా కార్పొరేషన్	...	46.88
18. పోలీసు గృహనిర్మాణ పథకం	...	30.39
19. సెక్రటేరియట్, తదితర ఆఫీసు కట్టడాలు	...	55.00

పనివేగాన్ని హెచ్చించేందుకై ఈ క్రింది మూడు ప్రాజెక్టుల కేటాయింపులను అధికం చెయాలని ఉత్తర్వులు జారీచేయబడినై :—

	(అదనపు మొత్తం)
1. శ్రీశైలం	రూ. 55 లక్షలు
2. పోచంపాడు	40 ,,
3. తుంగభద్ర ఎగువకాలవ	40 ,,

వివిధ రంగాల్లోపల చేసుకొనే సర్దుబాట్ల ఫలితంగా లభించనట్టి పైకం కోసం, ఈ పనులకుగాను నేను మళ్ళీ ఎప్పుడో శాసనసభలో సప్లిమెంటరీ గ్రాంట్లను నివేదిస్తాను

ఋణాలు, అడ్వాన్సులు

వివిధ పద్దులకింద అప్పుల, అడ్వాన్సుల ఖాతాన వంపిణీలు రూ. 15.92 కోట్లు వుంటాయి. ముఖ్యాంశాలు ఇవి :—

		(రూ. లక్షలు)
1. పురపాలక సంఘాలు వగైరాలకు ఋణాలు		153.10
2. భూమి అభివృద్ధి, వ్యవసాయదార్ల ఋణాల చట్టంకింద సాగుదార్లకు ఋణాలు	...	55.00

	(రూ. లక్షలు)
3. రసాయనిక ఎరువుల కొనుగోలుకు ఋణాలు	390.05
4. సహకార సంఘాలకు, భూమి తనఖా బ్యాంకులకు ఋణాలు ...	48.20
5. చేనేతపనివారల సహకార సంఘాలకు గృహ నిర్మాణ పథకాలకై ఋణాలు ...	7.50
6. కొత్తవావి విరాళ పథకం క్రింద అప్పులు ...	48.00
7. జాతీయ విస్తరణ సేవా, సమాజిక అభివృద్ధి కార్యక్రమాలక్రింద ఋణాలు ...	120.70
8. తక్కువ ఆదాయవర్గపు, తదితర గృహ నిర్మాణ పథకాలు ...	149.20
9. పారిశ్రామిక ఎస్టేట్ల ఏర్పాటుకై చిన్న పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌కు ఋణాలు ...	30.00
10. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు ఋణాలు...	338.85
11. తక్కావీ ఋణాలకుగాను పంచాయతీ సమితులకు అడ్వాన్సులు ...	60.66

ప్రజాఋణం

ఈ ఏడాది రూ. 10 కోట్ల ప్రజాఋణాన్ని సేకరించాలని వుంది. చిన్న పొదుపు ఉద్యమంలో మనవాటాకింద సుమారు రూ. 3 కోట్లు రాగలవు. ప్రణాళికా పథకాలు వగైరాలకు కేంద్ర ప్రభుత్వంచేసే ఋణసహాయం రూ. 32.11 కోట్లదాకా వుంటుంది. వివిధ ఋణాల చెల్లింపుకు చేసే రూ. 14.90 కోట్ల కేటాయింపుపోను, ప్రజాఋణంలో కలిగే నికరమైన పెరుగుదల రూ. 30.01 కోట్లు వుంటుంది. 1963 మార్చి నెలాఖరుకు ప్రజాఋణం రూ. 274.30 కోట్లు వుంటుంది.

అప్పు, డిపాజిట్లు వగైరా

డిపాజిట్లు, మిగతా అప్పు పద్దుల వ్యవహారాల కింద వసూళ్ళు, పంపకాల మూలంగా రూ. 1.31 కోట్ల నికరవ్యయం ఉండవచ్చు.

రొక్కపు నిల్వ

ఈ ఏడాది రూ. 7.15 కోట్ల తరుగు నిల్వతో ప్రారంభమై రూ. 6.31 కోట్ల తరుగు రొక్కపు నిల్వతో ముగియవచ్చు.

పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్

ప్రభుత్వం గత సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ అనే సంస్థను ప్రారంభించింది. దీనికి రూ. 3 కోట్ల పెట్టుబడి ఆమోదింపబడింది. జారీచేయబడిన పెట్టుబడి ఒక కోటి రూపాయలు. ఋణాలు, గ్యారంటీలు వగైరాల ద్వారా పారిశ్రామికులకు ఆర్థిక సహాయం చేసి, రాష్ట్రాలలో పారిశ్రామికాభివృద్ధిని వేగిర పరచటం ఈ సంస్థ లక్ష్యం. ప్రైవేటు పరిశ్రమల మూలధనంలో వాటాలు తీసుకొని, అవసరమైతే కొన్ని నిర్దిష్ట ప్రాజెక్టుల తరపున కొన్ని పరిశ్రమలను సూటిగా అభివృద్ధిపరచి ఈ సంస్థ పారిశ్రామికాభివృద్ధికి సహాయపడుతుంది.

సూటిగా పాల్గొనేందుకుగాను పది పరిశ్రమల విషయంలో ఈ సంస్థ పరిశీలనకు పూనుకుంది. ఈ పది పరిశ్రమల మొత్తం అంచనా ఖర్చు సుమారు రూ. 19.65 కోట్లు వుంటుంది. అప్పుడే రెండు పరిశ్రమలకు, అనగా గ్యాస్ సిలండర్లకు, బాల్ బేరింగులకు ఈ సంస్థ లైసెన్సులను సంపాదించింది. ఎలక్ట్రిక్ మోటార్లు, గాజు వస్తువులు, హైటెన్షన్, లోటెన్షన్ ఇన్స్యులేటర్స్ విషయాల్లో కూడా లైసెన్సులు త్వరలోనే రావచ్చు. మిగతా విషయాల గురించి కూడా పని జరుగుతోంది. మన రాష్ట్రంలో ఒక చిన్నరకం ఇనుము, ఉక్కు యంత్రాగారాన్ని స్థాపించాలనే ప్రతిపాదన ఉంది. కేంద్ర ప్రభుత్వం నియమించిన సాంకేతిక సంఘం ఒకటి ఈ ప్రాజెక్టును గురించి పరిశీలిస్తోంది.

ఈ క్రింది రకం సహాయాలకోసం ఇప్పటికి 16 దరఖాస్తులు పారిశ్రామిక సంస్థల నుంచి కార్పొరేషన్‌కు చేరినవి:—

(అ)	కేపిటల్ ఇష్యూ రద్దుగాని, పెట్టుబడిగాని	...	రూ. 123 లక్షలు
(ఆ)	ఋణాలు	...	రూ. 143 లక్షలు
(ఇ)	వాయిదా వేయబడిన చెల్లింపులకు మరియు/లేదా ఋణాలకు గ్యారంటీ	...	రూ. 425 లక్షలు
	మొత్తం		రూ. 691 లక్షలు

వీటిలో మూడు సంస్థలకు సహాయం మంజూరు చేయబడింది. మిగతా వాటి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నవి. ప్రజల నుంచి ఫిక్సెడ్ డిపాజిట్లను స్వీకరించి, కార్పొరేషన్ తన వసతులను వృద్ధి చేసుకోవాలని అనుకుంటోంది. కార్పొరేషన్ కార్యకలాపాలు, అది సమకూర్చే సహాయ సౌకర్యాలు ఎక్కువగా తెలుస్తున్నకొద్దీ, పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలు, పారిశ్రామికులు ఇంకెక్కువగా ఈ సంస్థనుంచి ప్రయోజనాన్ని పొందగలరు.

మైనింగు కార్పొరేషన్

రాష్ట్రంలో వివిధ ఖనిజాల సక్రమ పరిశోధనకు, సాధ్యమైన చోట ప్రైవేటు రంగంతో కలిసి, ఖనిజాలపై ఆధారపడే పరిశ్రమలను పెంపొందించ టానికి ప్రభుత్వం తన పూర్తి యాజమాన్యం క్రింద ఆంధ్ర ప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసింది.

ఈ సంస్థ సుమారు ఒక ఏడాది నుంచి పనిచేయటం ప్రారంభించింది. కృష్ణాజిల్లాలోని ముడి యినుమును పైకి తీసే విషయంలో ప్రస్తుతం కృషి జరుగుతోంది. భారతదేశ ప్రభుత్వ వ్యాపార కార్పొరేషన్ ద్వారా ఈ ముడి యినుము ఎగుమతి చేయబడుతుంది. ఈ ప్రాంతంలో మైనింగ్‌పని 1961 డిశంబర్ ఆఖరు వారంలో ఆరంభమైంది. ఇప్పటికి లక్షటన్నుల పైగా ముడి యినుమును తీయటం జరిగింది. సుమారు రూ. 17 లక్షలు ఖరీదుచేసే ముడి యినుము, అంటే 35 వేల టన్నులదాకా కాకినాడ, బందరు రేవుల నుంచి ఎగుమతి చేయబడింది. ఇతర రకం ముడి యినుము, మ్యాంగనీస్, సున్నపు రాయి, పాలరాయి, కుమ్మరిమట్టి, బారైట్స్ వగైరా ఖనిజాలకు సంబంధించిన పథకాలు కూడా ఉన్నయ్. మరి ఆస్‌బెస్టాస్, రాగి, గ్రాఫైట్ లాంటి విలువగల ఖనిజాల గురించి పరిశోధించి, వాటిని వినియోగంలోకి తేవటానికి కూడా పథకాలు ఉన్నాయి.

తయారీ విషయంలో, ఈ కార్పొరేషన్ లైమ్ కాల్సినేషన్ కేంద్రాన్ని, క్లైవాషింగ్ కేంద్రాన్ని, పాలరాయి తయారీ కేంద్రాన్ని, రాష్ట్రంలోని ఖనిజ వసతులపై నడిచే చిన్న పరిశ్రమలను నెలకొల్ప టానికిగాను కొన్ని పథకాలను పరిశీలిస్తోంది.

ఈ కార్పొరేషన్‌కు ఆమోదింపబడిన పెట్టుబడి రూ. 50 లక్షలు. రాష్ట్ర మూడవ ప్రణాళిక కేటాయింపులోంచి ఈ డబ్బును సమకూర్చుకోవాలి. ఇప్పటికి ప్రభుత్వం రూ. 13.3 లక్షలను సమకూర్చింది. వచ్చే కొలది నెలల్లో మరొక రూ. 6.7 లక్షలను సమకూర్చాలని ఉంది. ఇది కాక, కార్పొరేషన్ రూపొందించిన కార్యక్రమానికి సుమారు మరొక రూ. 45 లక్షలు కావాలి. ఇందులో రూ. 20 లక్షలు ప్రస్తుత సంవత్సరంలోనే కావాలి. మిగతా పథకాల విషయంలో లభించ గల పొదుపులోంచి ఈ డబ్బును చేకూర్చుకోవాలి.

ప్రస్తుత సంవత్సరం ఈ కార్పొరేషన్‌కు ఖనిజాలద్వారా సుమారు రూ. 75 లక్షలు రావచ్చు. కార్పొరేషన్ కృషి విస్తరిస్తున్నకొద్దీ, ఈ మొత్తం వచ్చే సంవత్సరాల్లో పెరుగుతుంది.

రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్

1961-62 లో రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ రాష్ట్రంలోని 105 పారిశ్రామిక సంస్థలకు మొత్తం రూ. 98.83 లక్షలు ఋణాలను మంజూరు చేసింది. పారిశ్రామిక

ఎస్టేట్లలో ఏర్పాటయిన చిన్న పరిశ్రమలకు, మార్జిన్ విషయంలోనూ, ఋణాల గడువుకాలం విషయంలోనూ సహాయ నిబంధనలను సడలించిందికూడా.

కార్పొరేషన్ ఏడాదికి 6½ శాతంనుంచి 7 శాతానికి తన అప్పు రేటును పెంచింది. అయితే ఈ పెరుగుదల నిర్ణీత తేదీలకు చెల్లించిన వడ్డీమీద, దఫాల వారీల చెల్లింపులమీద ½ శాతానికి లోబడి వుంటుంది.

నిర్వహణ ఖర్చులు వగైరా పోను, కార్పొరేషన్ ఆదాయం గ్యారంటీ చేయబడిన కనీసపు డివిడెండ్‌ను చెల్లించటానికి సరిపోవటం లేదు. 1961-62 కి ప్రభుత్వం రూ. 2.25 లక్షల విరాళాన్ని ఇవ్వవలసి వుంటుంది.

ఆల్విన్ మెటల్ వర్క్స్

హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్, హైదరాబాద్ ఒక్కొక్కటి పదేసి రూపాయల చొప్పున, తన విస్తరణ కార్యక్రమానికై, 8,60,655 కొత్త ఈక్విటీ వాటాలను జారీ చేయటానికి నిశ్చయించింది. ప్రభుత్వం 4,24,585 కొత్త ఈక్విటీ వాటాలను, ఒక్కొక్కటి పదేసి రూపాయల చొప్పున ఇప్పటి 1,69,834 ఈక్విటీ వాటాలపై 'రైట్ షేర్సు'గా తీసుకోనవలసిందిగా ఈ కంపెనీ కోరింది. కంపెనీ వాటాల్లో ప్రభుత్వపు ఇప్పటి శాతాన్ని నిలబెట్టి వుంచుకోవటం కోసం, ఈ కంపెనీ కోరికకు సమ్మతించటానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఒక్కొక్కటి పదేసి రూపాయల చొప్పున 4,24,585 కొత్త ఈక్విటీ వాటాలను కొనటం జరిగింది. ఇందుకు రూ. 42,45,850 లు అయింది.

ప్రభుత్వ జీవిత భీమానిధి

ప్రభుత్వ జీవిత భీమానిధిని ఆంధ్ర ప్రాంతపు ఉద్యోగులకుకూడా విస్తరింప జేశాక, దాని వ్యాపారం త్వరత్వరగా వృద్ధి చెందుతోంది. 1962 మార్చి నెలాఖరుకు అమలులో ఉన్న పాలసీల సంఖ్య 48,320. మొత్తం వ్యాపారపు విలువ రూ. 5.31 కోట్లు. ప్రభుత్వోద్యోగులందరినీ సాధ్యమైనంత త్వరగా భీమా నిధిలో చేర్పించటానికై తీవ్రకృషి ఆరంభమైంది. క్రమేణా భీమానిధి వ్యాపారం రూ. 10 కోట్లను దాటవచ్చు.

వార్ధక్య పింఛనులు

1961 నవంబరులో ప్రవేశపెట్టబడిన వార్ధక్య పింఛను పథకంక్రింద, 70 ఏళ్ళు ఆ పైబడిన అసహాయులకు, జీవికను సంపాదించుకొనటానికి వీలు లేకుండా పూర్తిగా అంగవైకల్యం పొందినవారికి జీవితాంతం పింఛనులను, ఆ యా ప్రాంతాలబట్టి నెలకు రూ. 15 నుంచి రూ. 20 ల దాకా ఇవ్వాలని ఉద్దేశ్యం. వయస్సు పరిమితిని 65 ఏళ్ళకు తగ్గించాలనే ప్రతిపాదన ఒకటి ఉంది.

నాన్ గెజిటెడ్ ఉద్యోగుల డిమాండ్లు

నాన్ గెజిటెడ్ ఉద్యోగుల జీతాలను 1958 లో సవరించటం జరిగింది మళ్లీ గత సంవత్సరం కరువుభత్యాన్ని మూలవేతనంతో కలిపేసి, ఆ విధంగా మళ్లీ జీతాలను సవరించటం జరిగింది. ఈ రెండు సార్లు జరిగిన జీతాల సవరణ మూలంగానూ, ఇందునిమిత్తమై స్థానిక సంస్థలకు, ప్రభుత్వ సాహాయం పొందు తున్న సంస్థలకు ఆర్థిక సహాయం చేయటం మూలంగానూ, గ్రామోద్యోగులకు తాత్కాలిక సహాయం జేయటం మూలంగా ఏర్పడిన అదనపు భారం మూలంగానూ ఏడాదికి సుమారు రూ. 8 కోట్లదాక ఖర్చు చేయవలసివచ్చింది. కాగా. ప్రాధాన ఆహారధాన్యాల ధరలు, ఇతర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని, కనీసం రూ. 150 లకు తక్కువ సంపాదిస్తున్న ఉద్యోగులకైనా కరువుభత్యపు, రేట్లను ఎంతో కొంత పెంచాలని నాన్ గెజిటెడ్ ఉద్యోగుల విజ్ఞప్తులు చేస్తున్నారు. కాని ఇలాంటి సౌకర్యం సమకూర్చటం ప్రస్తుతానికి సాధ్యమయ్యేట్టులేదు—మన ఆర్థిక పరిస్థితి, అభివృద్ధిరంగంలోని మన భాధ్యతలు మన కృషి ఇందుకు వెసులుబాటును కలిగించేవిగా లేవు. అయినా ప్రభుత్వం వచ్చే సంవత్సరాల్లో ఈ విషయాన్ని పరిశీలించవచ్చు.

జీతాల ప్రమాణాలను రెండుసార్లు సవరించినా, అందులో ఏవో లోపాలు న్నాయని శాసనసభలోనూ, బైటాకూడా పేర్కొనటం జరిగింది. అలాంటి సందర్భాలు అక్కడక్కడ ఉండవచ్చునని ప్రభుత్వం భావించి నప్పటికి, ఏలాంటి అపోహాను తావీయకుండా వుండటానికై ప్రభుత్వం ఈ లోపాలనుగురించి విచారించేందుకుగాను ప్రణాళికాశాఖ కార్యదర్శిని, ఆర్థికశాఖ కార్యదర్శిని నియమించాలని నిశ్చయించింది. వారి సిఫార్సుల ననుసరించి. వచ్చే కొలది నెలల్లో ఈ లోపాలను సాధ్యమైనంతవరకు తొలగించటానికి ప్రయత్నిస్తాం.

ధరల పెరుగుదలను అరికట్టటానికి, ఆహారధాన్యాలు వగైరాల్లాంటి ముఖ్య పదార్థాలను బజారులోకన్న చౌక ధరలకు సమకూర్చటానికి, ముఖ్య నగరాల్లో ఉద్యోగుల వినియోగ సహకార స్టోర్సులను ఏర్పాటుచేయటం మంచి దని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకాన్ని గురించిన వివరాలు తయారుచేయ బడుతున్నాయ్.

సాధనా సదుపాయాలు

నేనిదివరకే చెప్పాను; రెండవ ప్రణాళిక తొలి అంచనాల ప్రకారం రూ. 175 కోట్లు. కాని మొత్తం వినియోగం రూ. 189 కోట్లు. అంటే అదనంగా రూ. 14 కోట్లు ఖర్చు అయినదన్నమాట. ఇందుమూలంగా రాష్ట్ర ఆర్థికస్థితిగతులకు తాకిడికలిగింది. ఫలితం ఏమిటంటే, 1961 ఏప్రిల్ 1 వ తేదీన మనం రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియామీద ఓవర్ డ్రాఫ్ట్‌తో సంవత్సరాన్ని ప్రారంభించుకొన్నాం. 1961-62 ప్రణాళికా పథకాలకు వేసినవసతుల అంచ నాల్లో రూ. 12 కోట్ల ఋణానికి అవకాశం చూపబడింది. ఆ తర్వాత ఆ మొత్తం

రూ. 10 కోట్లకు తగ్గించబడింది. నికరపు వసూళ్ళు రూ. 11 కోట్లు, ఆ విధంగా ఆ పద్దుకింద రూ. 1 కోటి తరుగుదల సంభవించింది. అలాగే చిన్న పొదుపు ఉద్యమం కూడా మొదట్లో అనుకున్నంతగా కలసిరాలేదు, ఇక ప్రతికూల వాతావరణ పరిస్థితులవలన దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాలకై చాల డబ్బు వెచ్చించటం జరిగె. మరి భూమిశిస్తు మాఫీలు, నిలుపుదలలు సరే. గత సంవత్సరం కొత్త పన్నులను వేయలేకపోయాం. ప్రణాళికకు సమకూర్చు కోగలగిన మొత్తం సుమారు రూ. 10 కోట్లు అంతే. పోతే, కేంద్ర ప్రభుత్వ సహాయం రూ. 31 కోట్లతో కలుపుకుంటే, మొత్తం రూ. 41 కోట్లన్నమాట. కాని అనుకొన్న ప్రణాళికా వినియోగం 48 కోట్లు, అనగా మొత్తం మీద ప్రణాళిక ఆర్థిక వసతుల్లో తరుగుదల మొత్తం రూ. 7 కోట్లు. ఈ విషయం తరుగుతో మొదలైన ప్రారంభపు రొక్కపు నిల్వలో ప్రతిబింబిస్తూనేవుంది.

ఇక 1962-63 సంవత్సరానికి, ప్రణాళిక ఆర్థిక వసతుల్లో మన వాటాక్రింద కనీసం రూ. 17 కోట్లను సమకూర్చుకోవాలి. రూ. 10 కోట్ల ప్రజాఋణాన్ని ప్రకటించాలని సూచించబడింది. ఎక్సైజ్, అమ్మకపు పన్ను తక్కావీ ఋణాలు, భూమి రివిన్యూ బకాయీల వసూళ్ళవలన మరొక రూ. 2 కోట్లు రావచ్చు. మిగతా రూ. 5 కోట్లను కొత్త పన్నుల ద్వారా సమీకరించుకోవాలి. రూ. 50 కోట్ల ప్రణాళికను అసలు జరపటానికి ఇది బొటాబొటిగా సరిపోతుంది. ఇలా అయితే రూ. 305 కోట్ల మొత్తం వున్న ప్రణాళికా లక్ష్యాన్ని సాధించటం కష్టసాధ్యం అవుతుంది. కాబట్టి 1962-63 లో మనం కనీసం రూ. 55 కోట్లనైనా సరే ఖర్చు పెట్టాలి. విద్యుచ్ఛక్తి పథకాలకు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు, బస్తీలకు గ్రామ ప్రాంతాలకు వర్తించే మంచినీటి సప్లై పథకాలకు, తదితర ప్రధాన ప్రాజెక్టులకు ఇంకెక్కువ మొత్తాలను వినియోగించటానికి అప్పుడు అవకాశం వుంటుంది. కాని మన వైపున మనం రెండు, రెండున్నర కోట్ల రూపాయలను అదనంగా చేకూర్చుకో గలిగితేనే. ప్రణాళికా వినియోగాన్ని పైన చెప్పినట్లు పెంచుకొనటానికి సమ్మతించ వలసిందిగా ప్రణాళికా సమితికి నచ్చజెప్ప గలుగుతాం. అలా చేయగలమని ఆశిద్దాం.

పన్ను విధానాన్ని సక్రమం చేయటం

అమ్మకపు పన్ను:—ఇప్పటి అమ్మకపు పన్ను చట్టాన్ని అభివృద్ధి చేయటానికి తగిన అవకాశం వుంది. రేటు పద్ధతిని ఇంకా క్రమబద్ధం చేయవచ్చు. అలాగే వ్యవహార విధానాలను ఇంకా సులభతరం చేయవచ్చు. అందుకని ప్రభుత్వం ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ సంస్థను రాష్ట్రంలో అమ్మకపు పన్ను విధానం ఎలా పని చేస్తోందీ పరిశీలించి అమ్మకపు పన్ను ఆదాయాన్ని వ్యాపారానికి దెబ్బతగలకుండా పెంచేవిధంగా సిఫార్సులను చేయ వలసిందిగా కోరటమైంది. ఈ సంస్థయొక్క డైరెక్టర్ జనరల్ అయిన డా॥ పి. యస్. లోకనాథన్ ఇందుకు అంగీకరించారు నా కృతజ్ఞత. డా॥ లోకనాథన్ నివేదిక అందగానే ప్రభుత్వం ఈ విషయంలో ఒక నిర్ణయానికి రాగలుగుతుంది. కాని ఇందుకు కొంత వ్యవధి పట్టుతుంది. సంవత్సరం ముగిశాకగాని ఫలితాలు కనపడక పోవచ్చు.

భూమిశిస్తు :—ఇప్పటి భూమిశిస్తు మదింపురేట్లు ఎప్పుడో ముప్ఫయ్, నలభయ్ సంవత్సరాలక్రితం నిర్ణీతమైనట్టివి. ఇప్పటి భూమి సారానికిగాని, భూమి విలువకుగాని, పంటలకు రైతులిప్పుడు పొందుతున్న ధరలకుగాని ఈ పాతశిస్తు మదింపురేట్లతో ఏమి సంబంధంలేదు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లోని మెట్ట భూముల శిస్తు మదింపులో ఏమంత చెప్పుకోదగ్గ తేడాలేదని, పంచవర్ష ప్రణాళికలకు అనుకూలంగా ఈ మదింపులనుకూడా అయిదేళ్లకొకసారి పునఃపరిశీలన చేయటం మంచిదని, అలాంటి పరిశీలన వ్యవసాయిక-ఆర్థిక విషయాలపైన, ధరల ధోరణిపైన ఆధారపడివుండాలని అనంతరామన్ సంఘం సూచించింది. త్వరితంగా రవాణా అభివృద్ధిచెందటం, వ్యవసాయం ఒక వ్యాపారంగా వృద్ధిచెందడం, అఖిల భారత కమ్మోడిటీస్ మార్కెట్‌లోని మార్పు ప్రతిదానినీ ద్రవ్యంగా మార్చుకొనటం, ఎంచటం ఇవన్ని భూమిశిస్తు తగ్గించటానికి దోహదపడినై. కేంద్ర ప్రభుత్వం నియమించిన పన్నుల పరిశీలన సంఘమూ, 1951లో మద్రాసు ప్రభుత్వం ఏర్పాటుచేసిన భూమిశిస్తు సంస్కరణల సంఘమూ ఈమాదిరి అభిప్రాయాలనే వెలిబుచ్చినయ్. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లో మాగాణి మదింపులో బాగా తేడావుందని, ధరల పెరుగుదలకు, ప్రభుత్వం ఎప్పటికప్పుడు అధికంగా సమకూరుస్తున్ననీటి వనర్ల సౌకర్యాలకు, ఇతర సౌకర్యాలకు అనుకూలంగా రాష్ట్రమంతటా ఒకే మదింపు విధానాన్ని అనుసరించటం అవసరమనికూడ అనంతరామన్ సంఘం భావించింది.

భూమి శిస్తుతోపాటు ఇప్పుడింకా కొన్ని ప్రత్యేక లెవీలు ఉన్నయ్- వ్యాపారపు పంటలపై పత్యేక మదింపు, మెట్టభూముల మదింపులపై సర్‌ఛార్జీలాగా. వివిధ చట్టాలకింద భూమిపై అనేక రకాల విధింపులుజరిగి, రైతు మొత్తం చెల్లించే భూమిశిస్తు విషయం గజిబిజిగా వుందనే ఫిర్యాదు ఒకటి ఉంది. ఏదో ఒకే చట్టంకింద ఒకేసారి ఇంత అని విధిస్తే రైతుకు అది ఇంతకన్న సులభంగానూ, తేలిగ్గా తెలుసుకోటానికి వీలుగానూ వుంటుందని భావిస్తున్నారు. కాబట్టి ఇందాకచెప్పిన ప్రత్యేక లెవీలను రద్దుచేసి, మదింపు మూలప్రమాణాలను, రేట్లను పెంచాలని నిశ్చయించటం జరిగింది. అందుకు సంబంధించిన బిల్లు ఇదివరకే ప్రకటించబడింది. ఈ శాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టబడనున్నది. భూముల్లోని రకాలబట్టి, ప్రత్యేక లెవీల రద్దువలన కల్గిన లాభాలబట్టి మదింపురేట్లు పెంచబడటానికి బిల్లులో అవకాశం చూపబడింది.

మోటారుబండ్ల పన్ను :—ప్రస్తుతం ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లోనూ ఇటీవల మద్రాసునుంచి సంక్రమించిన ప్రాంతాల్లోనూ విడివిడిగా పనిచేస్తున్న మూడు మోటారుబండ్ల పన్నుల చట్టాలు ఉన్నయ్. ఈ మూడు చట్టాలకింద పన్ను విధింపుకూడా తేడాగానేవుంది. కాబట్టి రాష్ట్రపు జిల్లాలన్నిటిలోనూ ఒకే పద్ధతిన పన్నులను, విధానాలు వగైరాలను సమకూర్చే సమగ్ర శాసనాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

ముగింపు

మనం సాధించిన కృషిగురించి, మన ఆశయాలగురించి, మన యిబ్బందుల గురించి పూర్తిగా తెలియజేయటానికి ప్రయత్నించాను. అన్ని రంగాల్లోనూ

మనం కేవలం జయాన్నే సాధించామని నేను అనడంలేదు. కాని పూర్తి అయిన మొదటి రెండు ప్రణాళికల ద్వారానూ, ఇప్పుడు ఆరంభమైన మూడవ ప్రణాళికద్వారానూ సాధ్యమైనంత ఉత్తమ ప్రయోజనాలను సాధించటంలో ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేసిందని మాత్రం నేను చెప్పుకోగలను. కొత్త అవసరాలు, పరికరాలు తగినంతగా లేకపోవటం, అలాగే విదేశ మారక ద్రవ్యం సరిపడేంతగాలేకపోవటం, వీటికి తగ్గట్టు పరిపాలనా యంత్రాంగాన్ని రూపొందించటంలో ఉండే సాధక బాధకాలు, ఇవన్నీ అలావుండగా మనకు ముఖ్య సమస్య ఒకటివుంది. అదే ద్రవ్యసమస్య. మన మూడవ ప్రణాళిక రూ. 305 కోట్లది. ఇందులో మనం సమకూర్చుకోవలసిన మొత్తం రూ. 105 కోట్లు. ఈ రూ. 105 కోట్లలో సుమారు రూ. 60 కోట్లు బహిరంగ ప్రజా ఋణాల ద్వారానూ, రివిన్యూ మిగులులు వగైరాల మూలంగానూ లభించవచ్చు. మిగతా మొత్తానికి కొత్త పన్నులే మార్గం. మూడవ ఆర్థిక సంఘపు తీర్పు వలన మనకు జరిగేదల్లా, తప్పించుకొనటానికి వీలు కాని మన ఇతర బాధ్యతలు కొన్ని తగ్గటం. అంతే. ఇదివరకు ఒక సందర్భంలో నేచెప్పినట్లు మూడవ ప్రణాళికలో అప్పుడే ఒక సంవత్సరం మనం చూస్తూవుండగానే గడచిపోయింది. కాబట్టి గౌరవసభ్యులు ఈ బాధ్యతకు వాస్తవిక దృక్పథంతో పూనుకుంటే తప్ప, కాకపోతే ప్రజానీకపు అభ్యుదయానికి పునాదిలాంటివైన మన బహు-ముఖ-అభివృద్ధి కార్యక్రమాలు దెబ్బతింటయ్. మన బాధ్యతలను నిర్వర్తించటంలో నేను గౌరవసభ్యుల సానుభూతిని, సహకారాన్ని అభ్యర్థిస్తున్నాను. గతంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు సర్వదా ఉత్సాహంతో ముందుకు వచ్చి, పన్నులద్వారా, ఋణాలద్వారా రాష్ట్రద్రవ్యనిధికి దోహదపడే పెన్నిధిగా వుంటూ వస్తున్నారు. ఆర్థిక పరిస్థితులబట్టి, ఇతరపరిస్థితులబట్టి భూమిశిస్తులో పెరుగదల, అలాగే ఇతర పన్నులు సమంజసమైనట్టివే. మరి ప్రజలు వీటిని పూర్వంలోవలెనే ఆమోదించి, ప్రభుత్వంతో సహకరిస్తారనే గాఢవిశ్వాసం నాకువుంది. ఇంతకు మునుపు నివేదించాను—నాగార్జునసాగర్ ప్రాజెక్టు, శ్రీశైలం, పోచంపాడు, తుంగభద్ర ఎగువకాల్వ, విద్యుచ్ఛక్తి, చిన్న నీటివసతులు, బస్తీప్రాంతాలకు, గ్రామ ప్రాంతాలకు మంచినీటి సప్లై, మలేరియా నిర్మూలన వగైరా ముఖ్య కార్యక్రమాలకు ఎక్కువ డబ్బును సమకూర్చటానికై ప్రస్తుత సంవత్సరపు వినియోగాన్ని రూ. 55 కోట్లకు ప్రభుత్వం పెంచాలనుకుంటోందని చెప్పాను. ప్రభుత్వం ఈ ఆశయాలను సఫలం చేసుకొనగలిగేట్టు గౌరవసభ్యులు చేస్తారనటంలో సందేహంలేదు.

పరిస్థితులను ఎదుర్కొని, ప్రజలపట్ల మనకున్న బాధ్యతలను నిర్వర్తించటంలో మనందరకు తగిన వివేకాన్ని, బలాన్ని, ధైర్యాన్ని ఇచ్చి, మనను శ్రేయోమార్గంలో ముందుకు నడిపించమని పరమేశ్వరుని ప్రార్థిస్తూ, ముగిస్తున్నాను నాప్రసంగాన్ని, సకలజనులూ సుఖీభవ.

జైహింద్

ANNOUNCEMENT re:

BUSINESS OF THE HOUSE.

Mr. Speaekr : I have to announce the following business of the House.

1. The Andhra Pradesh Land Revenue (Additional Assessement Bill, 1962 : 25th and 26th June, 1962.

2. The Andhra Pradesh Tenancy Bill .. 14th July 1962.

3. The Andhra Pradesh Village Panchayat Bill, 1962. 27th July 1962.

4. Consideration of the Report of the Select Committee on the Andhra Pradesh Land Revenue (Additional Assessement) Bill, 1962 : 30th and 31st July and on further days till the Bill is passed.

12.10 *P. M· The House then adjounred till Half Past Eight of the Clock on Monday the 25th June,* 1962.

APPENDIX

Speech of Sri K. Brahmananda Reddy, Finance Minister, presenting the Budget for 1962-63 *to the Andhra Pradesh Legislature on the 22nd June,* 1962.

SIR,

I rise to present the Budget of the State of Andhra Pradesh for the year 1962-63.

The hon'ble Members will recall that an interim Budget was presented to this House in March 1962, along with the request for a 'vote on account' for a sum of Rs. 68.45 crores to enable the Government to carry on the administration till the final Budget was passed by the Legislatue. The Budget which I am now presenting deals with the receipts and expenditure of the Government for the full year, 1962-63, and includes the transactions already covered by the 'vote on account.'

As usual, the Budget has been framed against he background of the economic situationin the country generally and in the State in particular, and our commitments and aspirations as reflected in the Third Five-Year Plan.

So far as the economic situation is concerned, I am separately circulating a document containing necessary economic data and a review of the principal indicators of economic trends in the State, such as, agricultural production, prices, industrial output, employement, etc., during the year 1961. A persual of this document will reveal that except for some deterioration in the field of agricultural production due to unfavourable seasonal conditions in certain parts of the State, the economic situation was, by and large, satisfactory.

There was a fall in acreage as well as production in almost all the principal agricultural commodities. On the other hand, most of the industries registered significant increase in production. The annual, average wholesale prices of important agricultural commodities generally showed a mixed trend. Labour situtation in 1961 was slightly worse than in 1960 in the sense that the strikes, though less in number involved more workers and were of longer duratin. There was, however, a marked improvement in the employment opportunities and placements actually effected.

The expenditure target set out in the Second Five-Year Plan of Andhra Pradesh was of the order of Rs. 175 crores, against which the actual outlay was nearly Rs. 189 crores. Our taxation effort during the Second Plan period was quite satisfactory. The response to our public loans was also encouraging. We were able to fulfil all the principal objectives of the Second Plan in the sense that there was a definite improvement in the level of agricultural and industrial productin besides the provision of increased opportunities for employment both for the educated classes in the urban areas and the labour in industries, as well as rural areas. The experience gained during the first two Plans enabled the State Government to strive for a much larger Third Five-Year Plan. Our Third Five-Year Plan envisages a total outlay of Rs. 305 cores broadly allocated under the following heads :-

Heads.		*Second Plan*	*Third Plan.*
		(Rs. Cores).	
1. Agricutural Programmes	.. ..	37.37	73.08
2. Irrigation	.. ..	57.43	76.23
3. Power	.. ..	38.53	64.94
4. Industries	.. ..	10.15	19.43
5. Transport	.. ..	9.52	11.56
6. Social Services	.. ..	33.05	55.51
7. Miscellaneous	.. ..	2.54	4.25
	Total ..	188.59	305.00

Out of Rs. 305 crores, a sum of nearly Rs. 120 crores represents the amount required for completing the schemes started under the Second Five-Year Plan, while the balance is available for undertaking new projects and schemes.

The allocation of funds under various heads in the State's Third Five-Year Plan follows, more or less, the principles adopted in the National Plan under the State Sector, the pride of place being naturally assigned to Agricultural and Irrigation Schemes, the next item being development of Power.

Financial Resources.—As regards financial resources required for the Third Plan, it is expected that the Central assistance by way of loans and grants will be about Rs. 200 crores and the balance of Rs. 105 crores will have to be raised by the State through fresh taxation, borrowings, recovery of loans, etc.

The Plan outlay for 1961-62, which was the first year of the Third Five-Year Plan, was fixed at Rs. 48 crores and was later revised to Rs. 48.54 crores. In addition, an amount of Rs. 3.00 crores was allotted for certain special development schemes for the Telangana area, recommended by the Andhra Pradesh Regional Committee.

But in pursuance of the advice given by the Planning Commission and in consideration of the financial resources available for implementing the Plan, it was decided to include the schemes also in the Plan within the ceiling of Rs. 48.54 crores. The Plan was accordingly revised and a sum of Rs. 26.77 crores was allotted for Andhra region and the balance of Rs. 21.77 crores for Telangana region.

The Annual Plan for 1962-63 contemplates a total outlay of Rs. 49.97 crores of which Rs. 16.00 crores will be on Revenue Account and the balance of Rs. 33.97 crores will be on Capital Account including loans and advances. The allocation of this outlay under principal heads of development is as follows :

Heads	1961-62	1962-63
	(*Rs. Crores*)	
1. Agricultural Programmes	10.25	12.37
2. Irrigation and Power	24.04	21.45
3. Industries	3.00	4.79
4. Roads and Road Transport	3.12	2.76
5. Social Services	7.79	8.09
6. Miscellaneous	0.34	0.51
Total ..	48.54	49.97

In addition, a sum of Rs. 3.33 crores will be spent on centrally sponsored schemes under the following heads of develoment.

	(*Rs. Crores*)
Agricultural Programmes	2.07
Irrigation	0.02
Industries	0.22
Roads and Road Transport	0.07
Social Services	0.91
Miscellaneous	0.04
Total ..	3.33

The Government of India have promised to provide Rs. 33 crores by way of loans and grants for the State Plan. This will be in addition to Rs. 3.27 crores, which they will give for the centrally sponsored schemes (the balance of Rs. 6 lakhs being found by the State Government). On our part, we shall have to raise Rs. 17 crores through taxation, borrowings, etc.

Progress of the Plan

Among the Budget papers which have been circulated, the hon.'ble Members will find a note indicating the progress made in the various fields during the first year of the Third Five-Year Plan, *i.e.*, 1961-62. I shall content myself with mentioning the salient features of our achievements in the different fields.

Agriculture.—An area of 28.92 lakh acres was covered under the programme for control of pests and diseases and 700 hand-operated sprayers and dusters and 1.56 lakhs seedlings were distributed during the year. The quantity of rural compost produced was 94.98 lakh tons as against the target of 100.43 lakh tons. The soil conservation programme was extended to 27,140 acres while 52,000 acres were brought under consolidation of holdings. Loans under the New Well Subsidy Scheme were advanced for sinking 5,995 wells.

Animal Husbandry.—Besides opening 10 stationary and 17 rural veterinary dispensaries, the Department was also able to establish 3 cattle-cum-dairy farms and 6 training centres for imparting training to farmers. The Integrated Milk Supply Scheme for Hyderabad and Secunderabad towns also made considerable headway.

Forests.—The progress of work on the laying of the Zoological Park in Hyderabad was satisfacoty. The Department was also able to lay 52 miles of forest roads during the year while teakwood, casuarina, matchwood and eucalyptus plantations and red sanders were raised over an area of 5,088 acres against the original target of 4,983 acres.

Fisheries.—Besides training the departmental officers and fishermen, the Department's programme for construction of 30 mechanised boats was completed during the year. The expanded nutrition programme was also introduced in 8 Blocks. In order to encourage pisciculture, the Department distributed 26.88 lakhs fingerlings, 7.11 lakh fry and 14.23 lakh fish seeds.

Co-operation.—Seven hundred and sixty two new village Co-operative societies were started during the year thus raising the total number of societies in the State to 15,676 with a membership of 17.75 lakhs. Short term and medium term credit facilities extended to the members were of the order of Rs. 20.33 crores.

Community Development.—The Community Development Programme has already been extended to 24,417 villages comprising an area of 83,415 square miles and a population of 237 lakhs. The total number of Blocks so far established is 378, as follows :—

1.	Stage I Blocks	213
2.	Stage II Blocks	109
3.	Multi-purpose Blocks	4
4.	Pre-extension Blocks	52

Irrigation.—The Nagarjunasagar Project has been making steady progress and the actual expenditure incurred last year was about Rs. 10 crores as against the original provision of Rs. 9 crores. The additional sum of Rs. 1 crore was found by diverting savings under other development heads. The progress made under other major and medium irrigation projects is also reported to be satisfactory.

Power.—The schemes for generation of electric power have suffered a serious setback due to difficulties in the sanction and timely release of foreign exchange required for importing machinery and delays in the technical clearance of the schemes by the Central Water and Power Commission. The Plan for power development provides for the completion of 7 schemes—4 continuing schemes and 3 new

schemes designed to increase the installed generating capacity by about 460 M.W. Of the 4 continuing schemes, the Tungabhadra Hydro-Electric Scheme and Tungabhadra Nellore Hydro-Thermal Scheme for which necessary foreign exchange has been released are likely to be commissioned in 1963 or 1964 but no substantial progress could be made on the Upper Sileru Hydro-Electric Scheme mainly because of certain objections raised by the Orissa Government. It is expected that these difficulties will be overcome within the next few months.

The Telangana Hydro-Thermal Scheme is also being delayed for want of technical clearance from the Central Water and Power Commission and import licence. As regards the 3 new schemes, the work on Srisailam Hydro-Electric Scheme has been suspended pending the report of the Gulhati Commission while the Ramagundam Thermal Extension Scheme and the Kothagudem Thermal scheme are expected to be completed and commissioned by 1965 and 1966, respectively.

In the circumstances, therefore, the first year of the Third Plan was devoted to work on transmission and distribution lines, rural electrification and Telangana Hydro-Thermal Scheme, besides some preliminary works relating to Tungabhadra Hydro-Electric Scheme 2nd stage, Srisailam Hydro-Electric Scheme and Kothagudem Thermal scheme. The preliminary survey of Upper Sileru-Nagarjunasagar 220 K.V. lines was completed. Orders were placed for the erection of Hampi-Gooty-Cuddapah 132 K. V. line and additional boilers at Ramagundam Power House. The survey of the 198 mile long Tadepalli-Hyderabad line was completed and erection work started. Progress was also made on the erection of 60 miles long Hyderabad-Siddipet 66 K.V. line. During the year, electricity was extended to 395 villages in Andhra and 306 villages in Telangana.

As a result of the power shortage, heavy industries have been asked to cut down their demand during the peak load hours as the Board is unable to release supply to new industrial, agricultural and other consumers as freely as desired. In order to meet the situation, the Government of India have been requested to expedite sanction of foreign exchange, import licences, etc., for approved schemes so that there is no delay in their execution. The Government of India have also been requested to sanction the installation of additional thermal units at Kothagudem and Ramagundam over and above the Plan Schemes. These will, however, take a few years. Meanwhile, the following steps have been taken to meet the immediate situation.

(a) Rationing has been introduced in the Telangana area of the State.

(b) All the available diesel sets have been pressed into service. The old system stations at Vijayawada and Visakhapatnam are being run to capacity and their output is being fed into the grid.

(c) The periodical overhaul of the generating plant is postponed and every available set is being utilised.

(d) The annual overhaul and inspection of boilers has been staggered so that all the boilers are available for service during the period when the output from the hydro-stations is low,

(*e*) The industrial loads are staggered wherever possible.

(*f*) Arrangements have been made with the Government of Madras :

(*i*) to discontinue supply being given by this State to Madras from Chittoor, from 10th June 1962 ; and

(*ii*) for the supply of 2,000 K.W. power by Madras to this State.

(*g*) The Government of India were requested to sanction foreign exchange for the purchase of two-11-M.W. gas-turbo generators which can be erected and commissioned within a short time. They have accepted the request.

Industries :—The Industrial Development Corporation and the Mining Corporation are making steady progress and I shall presently give some idea of their achievements so far. The expansion programme of the Andhra Paper Mills could not proceed according to the original schedule due to exchange difficulties and delay in the preparation and finalisation of drawings, etc., for the factory building. Machinery worth about Rs. 1 crore has, however, been received partly last year and partly in the current year and the rest of the items are also expected to be received during the course of the year. Special steps are being taken for expediting the construction of buildings and installation of machinery so that the factory may go into production by the middle of next year. It has also been decided that the Andhra Paper Mills, which are at present being managed as a departmental undertaking, should be converted into a joint stock company with a Board of Directors consisting of officials and non-officials. The scheme also contemplates private participation in the new company on a minority basis.

Small Scale Industries also made considerable headway. The Department was able to complete the construction of 16 factory buildings at the Cuddapah Industrial Estate and 18 buildings each at the Industrial Estates at Sanathnagar and Chandulal Baradari. A separate Corporation was set up for the promotion and development of small scale industries, to which Government have subscribed a sum of Rs. 20 lakhs towards share capital and Rs. 35 lakhs as loan.

The programme for development of Handloom Industry included admission of 620 new members and 1,552 new looms, opening of 2 Inter-State Marketing Depots, construction of 535 houses and supply of 10 carding machinery, frame looms, warping machinery, etc. besides distributing a sum of Rs. 33 lakhs towards rebate.

In spite of initial difficulties in some cases, the Co-operative Sugar Factories also made steady progress during the year and Government also contributed a further sum of Rs. 15 lakhs towards share capital of these factories.

Education.—Important achievements in the field of education include :

(*i*) introduction of compulsory primary education,

(*ii*) opening and upgrading of a large number of elementary and secondary schools,

(*iii*) appointment of nearly 5,000 new teachers, and

(*iv*) provision of mid-day meals for school-going children.

Mid-day meals are being provided under two separate schemes. One is the "UNICEF MILK DISTRIBUTION SCHEME" which will operate in the Rayalaseema and Nellore districts covering about 1,52,000 primary school children. The other scheme will be implemented in collaboration with the organisation called "CARE" and will cover about 1,50,000 children in the Telangana districts and 50,000 children in 60 selected Panchayat Samithis in the Circar districts of Andhra.

As regards University education, one Government College of Arts and Science was opened at Chittoor, besides establishing a Tagore Chair in the Osmania University. U.G.C. pay scales were extended to teachers of all Government and aided colleges.

